Reg. No. 1118. 315873 విడివత్రిక అణ్ణర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Thursday, 16-12-1943 No. 216

చైనాకు సరిసమానహోదా
తూర్పుయుద్ధం: బ్రిటిష్‌వైఖరి
కామన్సులో ఈడెన్‌మంత్రి ప్రసంగం

లండన్, డిశంబరు 15:—

చైనాను మిత్రమండలిలోని పెద్దరాజ్యములలో సాటిరాజ్యంగా పరిగణించడమైనదనీ, జర్మనీపై విమానదాడులు జరిపి బాంబు వర్షం కురిపించేపద్ధతి సోవియట్‌రష్యాకు అంగీకారమైనదనీ ఈడెన్ మంత్రి నేడు కామన్సుసభలో యుద్ధచర్చల సందర్భంలో ప్రకటించాడు. అంతేగాక కెయిరో, టెహరాన్‌సులలో రహస్యపుటాలోచనబడికి లేవీ జరుగలేదనీ, ఏరాజ్యంతో ఇంగ్లండు ఒడంబడినప్పటికి తక్షణం తద్విషయమును తన కామన్సుసభలో ప్రకటించి వేస్తాడనీ బ్రిటిష్ విదేశాంగమంత్రి వెల్లడిచేశాడు.

చైనా : మిత్రమండలి

చైనాపట్ల మిత్రమండలిపైఖరిని ఈడెన్ ఈ విధంగా వివరించాడు. "చైనాను ఎంత మాత్రము భేదభావంతో మిత్రరాజ్యములు చూడడం లేదు. చైనాలో ఈపరిస్థితీయ హక్కులు రద్దుగావడంతో అదంతా అఖరై పోయింది. ఈ హక్కుల రద్దుకు ఇదివరలో చైనాలో వ్యాపారం సాగించినవా రందరు హర్షించడంచేత నాకు చాలా ఆనందం కలిగింది. చైనావారూ మనవారి ఈ వైఖరిని బహుమెచ్చుకుంటున్నారు.

దూరప్రాచ్యరంగంసంగతి ప్రస్తావించి, ఈడెన్ ఇలా అన్నాడు. "బ్రిటిషు వారికీ దూరప్రాచ్యంలో సామ్రాజ్యం వున్నందున ఆ సామ్రాజ్యంకోసం పెకసలాడే జపానుతో పోరు సల్పడం బ్రిటనుకు బహుసంకటంగా వున్నదని అనేకులు విమర్శించడం నే నెరుగుదును. ఆ వాదంలో కొంత బలం లేకపోలేదు. కాని దూరప్రాచ్యంలో నుసలిన మనవారిపై చేయబడే విమర్శలు కొన్ని సమయములలో అతికటువుగా, అన్యాయముగా కూడా వుంటున్నవని చెప్పకతప్పదు.

"ఈ సందర్భంలో చైనాకు అమెరికా పంపుతూవుండే అమితమైన సహాయాన్ని పేర్కొనవలసి వున్నది. మాన మాసమునకు సప్లయిలు హెచ్చుతున్నవి. ఇది చరిత్రలో ఒక అపూర్వమగు ఘట్టము."

లెబనాన్, ఫ్రాన్స్

పిమ్మట లెబనాన్ ఫ్రాన్సల బ్రిటన్ వైఖరినిగూర్చి ఈడెన్ మంత్రి ఇలా అన్నాడు:—

లెబనాన్‌లో ఫ్రెంచి రాజ్యప్రతినిధి హెల్లెలుచర్య సమర్థనీయం కాదు. ఫ్రెంచివారూ అతడినిరద్దును ఖండించారు. అందుచేత బ్రిటను సత్వరంగా చర్య గైకొనవలసి వచ్చింది. 1941 లో లెబనాన్ స్వాతంత్ర్యప్రకటనాన్ని ఫ్రాన్సు, బ్రిటన్ ఒత్తిడిపై చేయలేదు. ఫ్రెంచి మాండేట్ రద్దుకావలెనని బ్రిటన్ ఎన్నడూ ఫ్రెంచివారితో అనియుండలేదు. అందువల్ల ఈ విషయంలో బహు జాగ్రత్తగా బ్రిటన్ మెలగవలసి వచ్చింది.

సిరియా ప్రసంగంపై వెడలిన ఫ్రెంచి వ్యాఖ్యలనుగురించి ఈడెన్ ఇలాఅన్నాడు:—

"ఏది ఎట్లున్నప్పటికీ ఫ్రెంచి పునర్నిర్మాణం మనకు అతిముఖ్యమైన విషయం. ఫ్రాన్సు పెకసలివారు ఎంతగొప్పగా ఫ్రాన్సు తేరుకుతిలాఘలైనప్పటికీ ఫ్రెంచి భావిభాగ్య నిర్మాతలుగా లేరు. ఫ్రెంచిప్రజలే దానిని నిర్ణయించగలరు."

మధ్యధరా రంగం

మధ్యధరారంగంగురించి విషయమై తను చెప్పనుత్సహించిన సంగతులు అనేకం వున్నప్పటికీ, వాటిని వెల్లడిచేయడం హితకరం కాదు కనుక మిన్నకుండగలనని వస్తున్నదని ఈడెన్ మంత్రి ప్రకటించాడు. అనురాన్

4-వ పేజీ చూడుడు.

తూష్ణింభావము తగదు
దేశనాయకుల కర్తవ్యము
శ్రీశ్రీనివాసశాస్త్రిగారి విజ్ఞప్తి

నూతన ప్రపంచవ్యవస్థగూర్చి ఫీల్డు మార్షలు స్మట్సుగారొక్కమారే ఉపన్యాసం చేశారు కాని ఆ ఉపన్యాసంఫలితంగా చిక్కులు, సమస్యలు ఉదయించినయి. ప్రపంచ భవిష్యత్స్వరూపం నిర్ణయించడం అంత సులభమైనకార్యం కాదు. ఈవిషయమై ఆలోచించుకొంటే ఇంతకన్న గడ్డు సమస్య మరొకటిలేదని స్పష్టమగును. భారతదేశపు భవిష్యత్తుకూడ ఒక పెద్ద గడ్డుసమస్య. ఇంతకాలము అణగద్రొక్కబడియున్న ప్రాచ్యఖండపు ప్రజలకు ఆర్థిక రాజకీయ విషయములందు సమాన హక్కులను సంపాదించుటకై భారతీయులు చైనావారితో కలసి పనిచేయవలసియున్నది. రూజ్‌వెల్టు అధ్యక్షుడు ఉదారహృదయము గలవాడైయుండనచ్చును. కాని వారికి ఈ సమస్యయొక్క నిజస్వరూపం తెలియదు. ధైర్యంతో మనపక్షాన నిలబిపోరాడజాలడు. ఆసియాఖండపు సమస్యల వ్యాప్తి బాహుళ్యమును చూచి స్టాలిను తిబ్బిబ్బు చెంది ఈరోజవ మన కెందుకని తిరకాసుపడవచ్చును. అట్లొనర్చినఅతనిని నిందింపవారుకూడ ఎవరునవుండరు. కాలమహిమ ఫలితంగ అధికారం తలకెక్కిన చర్చిలు అమెరికలు 'భారతదేశపు గొడవ మాకు వదలండి' అని కోరి, దయాదాక్షిణ్యాలులేకుండ మన ఆశయాలకు భిన్నంగనిర్ణయాలు జరుపవచ్చును. మనలోని ముఖ్యులు పెద్దలు సకాలంలో ఎలుగెత్తి ఆక్షేపించకున్న ఈవిపరీత పరిణామం తప్పకుండ ఏర్పడుతుంది. కాని మనలోనిశక్తివంతులందరు కారాగారాలలో మగ్గుచుండుటచే భవిష్యత్తు నిరాశాజనకమైనదిగ కనుపడుచున్నది.

ఇది గొప్ప సంధ్యా సమయం. భారత స్వాతంత్ర్యానికిన్ని నూతన ప్రపంచ వ్యవస్థకున్ను అవినాభావసంబంధ మున్నది. ఈ సంధికాలంలో శాంతి స్థాపనకై సమావేశపరుపబడు మహాసభలో భారతదేశపు ప్రతినిధులు న్యాయమునకు ధర్మమునకు పోరాడినగాని మన ఈప్సితము సిద్ధింపదు.

ఈ విషయంలో మనకు ప్రతికూలంగ వకవర్గ మున్నదను విషయం మరువకూడదు. అన్ని ముఖ్య విషయముల గురించియు డొమినియను ప్రభుత్వములతో సంప్రదించడం బ్రిటనుకు అనుల్లంఘ్యమగు సాంప్రదాయమైనది. భారతదేశమునకు డొమినియను హోదా ఇచ్చువిషయంలో వీరికి అభ్యంతరం వుండుటకు అవకాశం లేదు. కాని వర్గవివక్షతను పాటించు కొన్ని డొమినియనులు మాత్రం భారతదేశపు కొత్తహోదావల్ల తమ విధానాలకు అభ్యంతరం కలుగని విధంగ తమ కట్టుదిట్టములు గావించుకొన ప్రయత్నించును. ఆఫ్రికాఖండంలో శ్వేతజాతుల ప్రాధాన్యానికి ఏమాత్రం అంతరాయం వుండకూడదని దృఢసంకల్పం గావించుకొనియున్నట్లుగా కొన్నిరున్నారు. పీరిస్వదు ప్రపంచంలో పెద్దలలో పెద్దవారుగ నున్నారు. భిన్నజాగరికతల సంఘర్షణ ప్రపంచశాంతికి ఉపద్రవకరమని వీరొక కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదింపవచ్చును. ఈ సమయంలో వారిమాటకు తిరుగుపుండదు. వీరి తత్వంలో ఇటీవల కొంత

4-వ పేజీ చూడుడు.

ఈ సంగ్రామ సంరంభ మెందులకు?
పాతవ్యవస్థను పునరుద్ధరించుటకా?
సర్. రాధాకృష్ణపండితుని జిజ్ఞాస

హైదరాబాదు, డిసెంబరు 14:—

భారతదేశమునందలి విశ్వవిద్యాలయముల సంచమసమావేశమున నధ్యక్షోపన్యాసము గావించుచు సర్ ఎస్. రాధాకృష్ణన్ గారిట్లు చెప్పిరి.

"అంతర్జాతీయ సంబంధములలో యుద్ధమునకు పూర్వ మవలంబించిన పద్ధతులనే యుద్ధానంతరమునుగూడ అవలంబింప వలెనని కొందరు కోరుచున్న కోర్కెను ప్రతిఘటింపనిచో విజయమువల్ల నెట్టి ప్రయోజనమును కలుగదు. మానవ స్వభావమును మనము సంపూర్ణముగా మార్చు టకవసరము. మన రాజకీయ ఆర్థిక సంస్థలను పునర్నిర్మించుటవసరము. సామ్రాజ్యములకొరకును, ఒక జాతి మరియొకజాతిపై అధికారము నెరపుటకును పోరాడుచో మనము అధర్మపక్షమున చేరి పోరాడినవార మగుదుము. నిరంకుశత్వమును స్థాపించుటకు పోరాడినవార మగుదుము. మనముగూడ హిట్లరు పరిజనమగుదుము.

ఇదివరకు మన కుండినది యిప్పుడుగూడ మన చేతులలోనే యున్నదని యిటీవల ఒక ఉపన్యాసములో చర్చిలుగారు చెప్పియుండిరి. యుద్ధమునకు పూర్వముండిన ఆంగ్లవ్యవస్థ పూర్తిగా నశించినదని తలచువారు గొప్ప పొరబాటు చేయుచున్నారని బ్రిటిషు ప్రచారశాఖ మంత్రి బ్రెండెన్ బ్రాకెన్ గారు చెప్పియుండిరి. ఇవి గొప్ప ఆపశకునములుగా నున్నవి. విజయానంతరముగూడ మనము గతమునకే మరలదలచుచో, మన కున్నదానిని రక్షించుకొనుటకు, మన హక్కులను కాపాడుకొనుటకు, దేశమునందలి మనఅధికారమును విదేశములయందలి మనరాజ్యములను నిలుపబెట్టుకొనుటకే మనము ప్రయత్నించుచో ఈ యుద్ధము కేవలము నిష్ప్రయోజనము. మరల ప్రపంచము సంగ్రామజ్వాలలో తగలబడ్డానును."

ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు మనము అర్హులముకామనియు, మతాదేశము మనలో మెండుగా నున్నదనియు, దేశమునకు శత్రువులనుండి భయమేర్పడినప్పుడుగూడ మనము ఏకము కాజాలమను ఆరోపణల విషయమై ప్రస్తావించుచు యిని విద్యావిధానము నందుగల లోపములవల్ల నేర్పడినవనియు, పిల్లలకు ఉచితనిర్బంధవిద్య లేకపోయెననియు, విశాలదృక్పథమును, స్వతంత్రముగా నిర్ణయములు చేసికొను శక్తిని మనము బాలురకు అలవరచకపోతి మనియు, సంపదయందును, విజ్ఞానమునందును భారతదేశము చైనా, జపానులకంటెను, సోవియటుయూనియను నందలి అస్వతంత్ర దేశముల కంటెను గూడ వెనుకబడియున్నదనియు సర్ రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

విజ్ఞానైక్యతను, మత సామరస్యమును నిశ్వవిద్యాలయములు బాలురకు బోధింపవలెనని సర్ రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

కస్తూరిబాయి నిర్బంధము
నిర్బంధవాసమే సుఖకరమని మన్‌స్టర్ వాదం!

లండను, డిసెంబరు 15:—

నిర్బంధంలోనే వైద్యసహాయ చక్కగా లభ్యమవుతున్నది గనుక శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారిని ఆరోగ్యకారణాల వలన విడుదల చేయనక్కరలేదని ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లుగా నేడు కామన్సుసభలో లార్డుమనుస్టరు వెల్లడిచేశాడు.

జబ్బుగావున్న కస్తూరీబాయి గాంధీగారిని విడుదల చేస్తారా? అని లార్డు ప్లాంబోర్డ్ వేసినప్రశ్నకు ప్రత్యుత్తరంగా పైసమాధానాన్ని ప్రభుత్వపక్షాన లార్డు మనుస్టర్ చెప్పాడు. మన్‌స్టర్ ప్రభువు ఇంకా ఇలా అన్నాడు: "శ్రీమతి కస్తూరీబాయిగాంధీగారికి ఇటీవల కొంతకాలంగా గుండెపోట్లు కలుగుతూవుండినవి. నవంబరుమాసాంతంలో రెండుపర్యాయాలు ఇండుమూలన ఆమెకు గుండెపోటు చాల అధికమయినది. ఆతర్వాత మరొకపర్యాయం కొద్దిగా తిరిగి పోటు వచ్చింది. ఆటుపిమ్మట బలహీనంగా వున్నప్పటికీ ఆవిడ ఆరోగ్యం అభివృద్ధి చెందినది."

"కొంతకాలంక్రిందట ఆరోగ్యకారణాలపై ఆమెను విడుదలచేయడం మంచిదా అని ఇండియాప్రభుత్వం యోచనచేసింది. ఆవిడ నిర్బంధావాసంలో వున్నటువంటి గుండెజబ్బు నిపుణుడు భారతదేశంలోని ఉత్తమోత్తమవైద్యులలో నొకడు గనుక ఆవిడ ఆరోగ్యం కుదుటబడడానికి ఆమె అక్కడ వుండడమే మంచిదని ప్రభుత్వం అభిప్రాయపడింది. నేటికి ప్రభుత్వవిషయం అదే."

"ఓహో! అయితే దేశరక్షణకు ప్రజాశాంతికి భంగం కలుగుతుందని కాదన్నమాట

4-వ పేజీ చూడుడు.

పండిత మాలవ్యా
83 వ జన్మదినోత్సవము

బెనారెసు, డిశంబరు 14:—

బెనారెసు విశ్వవిద్యాలయ స్థాపకుడు పండిత మదనమోహన మాళవ్యాగారి 83 వ జన్మదినోత్సవమును డిశంబరు 20 వ తేదీన స్థానిక హిందూ మహాసభవారు బహిరంగ సభనూలమున జరుపుతారు.

చతుర్భుజుడు
సృష్టివైచిత్ర్యం

బెనారెస్, డిసెంబరు 15:—

రామపూరులో నిన్న ఒక స్త్రీకి రెండు తలలు, నాలుగుచేతులతో ఒకశిశువు జనించెను. శిశువు యొక్క ఇతర అవయవాలన్నీ మామూలుగానే వుండెను. జన్మించిన తరువాత బిడ్డ కొంచెంసేపు మాత్రం జీవించివుండెను. ఈసృష్టి వైచిత్ర్యాన్ని చూడడానికి జనులు గుంపులు గుంపులుగా ఆ గ్రామానికి వెళ్లిరి.

సంయుక్తరాష్ట్రంలో రాజకీయఖైదీల విడుదల

లక్నో, డిసెంబరు 15:—

గత ఆగస్టు అల్లరుల సందర్భమున దేశరక్షణ నిబంధన 29 క్రింద ఖైదుచేయబడినవారిలో యిప్పటివరకు సగముమంది సంయుక్తరాష్ట్రములోని పలు జైళ్లనుండి విడుదలయ్యారని యూఫిగా తెలుస్తున్నది. ఇటీవల రెండునెలలలో విడుదలైన వారిసంఖ్యయే వెయ్యిదాటెను. ఆగస్టు అల్లరుల సందర్భమున మొత్తంమీద 2500 మంది సంయుక్తరాష్ట్రంలో నిర్బంధింపబడిరి.

హైదరాబాదులో రాజకీయఖైదీల విడుదల

హైదరాబాదు,(దక్కను),డిశంబరు 16:—

1942 ఆగస్టు మొదలు దేశరక్షణ నిబంధనల క్రింద ఖైదుచేయబడిన శ్రీమానిక్ ఛంద్ పహాడే, శ్రీగోపాలదేవశాస్త్రి, శ్రీ సులాబ్‌ఛంద్‌సరోరి, శ్రీ ఆర్. జి. పరంజపై, శ్రీస్వామి రామానందతీర్థులను నైజాము ప్రభుత్వం నిన్న విడుదలచేసెను.

ఇంకా ముస్తుళ్ళ మాత్రమే దేశరక్షణ నిబంధనలక్రిందనిర్బంధమున నున్నారు.

జయపూరులో రాజ్యాంగ సంస్కరణలు

జయపూరు, డిసెంబరు 14:—

జయపూరులో రాజ్యాంగ సంస్కరణలు ప్రవేశపెట్టనట్లు త్వరలో ఒక ప్రకటన వెలువడ గలదని రూఢిగా తెలుస్తున్నది. మైసూరు శాసనసభ వంటిది ఒక శాసనసభ యీ సంస్థానంలో నుండును.

అఖిలభారత సయిన్సుకాంగ్రెస్

కలకత్తా, డిసెంబరు 14:—

ఘనతవహించిన వైస్రాయిగారు ఢిల్లీలో రాబోవు జనవరి 3 వ తేదీని అఖిలభారత సయిన్సు కాంగ్రెసు ప్రారంభోత్సవం జరుపుటకు అంగీకరించారని తెలుస్తున్నది.

వ్యవసాయ సంస్కరణే జాతీయపునర్నిర్మాణం
నాల్గురెట్లు జనాభాను దేశం పోషించగలదు
శ్రీ బి. విశ్వనాథ్‌గారి అమూల్య సూచనలు

బెజవాడ, డిసెంబరు 15:—

నిన్న సాయంకాలము ఆంధ్ర పారిశ్రామికుల సంఘమువారు గావించిన విందులో ఇంపీరియల్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరగు డా॥ బి. వి. నాథ్‌గారు వ్యవసాయాభివృద్ధి విషయమై ప్రస్తావించుచు నిట్లు చెప్పిరి:—

పరిశ్రమలకు కావలసిన వస్తువుల ఉత్పత్తియందు రయితులు తగు విధముగా తోడ్పడునట్లు చూచుటమాత్రమేగాక, రయితుకు సమానము, సరసమునైనట్టి లాభము చేకూరునట్లు చూచుటగూడ దేశమునందలి పారిశ్రామిక సంస్థల కర్తవ్యమై యున్నది. ప్రభుత్వమువారు సాహసించి వ్యవసాయ సంస్కరణకై కార్యవిధానముల నవలంబింపవలసియున్నది. భారతదేశమువంటి దేశములో వ్యవసాయసంస్కరణ మనగా జాతీయపునర్నిర్మాణము, జాతీయ సంస్కరణ మేయగును. వ్యవసాయమునకు కావలసిన నీరు మున్నగు సౌకర్యములను మాత్రమే ప్రభుత్వమువారు సరఫరా చేయగలరు. వ్యవసాయమునకు కావలసిన ఉపకరణముల నన్నిటిని పారిశ్రామికులు తయారుచేయవలసియున్నది.

రష్యావారి మార్గము నవలంబింపవలెను

సమష్టివ్యవసాయపద్ధతి, యంత్రపు నాగళ్లతో భూమినిరున్ని సాగుచేయు పద్ధతి ఈ దేశమునకు యెక్కువగా ఉపకరింపవు. ఐనను, దుర్భటకార్యములను సాధించుటలో రష్యావారు చూపుచున్న దృఢసంకల్పమును కార్యదీక్షను భారతీయులు నేర్చుకొనవలసియున్నది. దేశం భరింపలేనంతమంది ప్రజలు భారతదేశములో సున్నారను వాదమును నే నంగీకరింపను. భారతదేశ సంపదను సరిగా అభివృద్ధిచేసినయెడల యిప్పటికంటె నాల్గురెట్ల ప్రజలను భారతదేశము పోషింపగల స్థితిలో నుండును. వ్యవసాయాభివృద్ధి కలిగించు యెట్టి కార్యక్రమములోనైనను నీరు ముఖ్యమైనదిగా నుండును. అమెరికాలో పెట్రోలు గొట్టాలు న్యూయార్కునుండి సాన్‌ఫ్రాన్సిస్‌కోవరకు నెట్లు చుండగా దేశములో ప్రతిభాగమునకు మనము నీటిని సరఫరాచేయు టెందుకు సాధ్యమగాదు?

అపూర్వమైన సంస్థ

మీరు నెలకొల్పిన ఆంధ్ర పారిశ్రామికులసంఘము అపూర్వమైన సంస్థ. ఈసంఘమును సరియైన పద్ధతులలో నడిపి అభివృద్ధి చేయుచో ఒక్క ఆంధ్రదేశ సౌభాగ్యమునకే గాక యావద్భారతదేశసౌభాగ్యమునకును అది తోడ్పడగలదు. మీరిట్టి సంఘము నెలకొల్పుటెంతయు సమంజసము. నేను ఉద్యోగము చాలించుకొన్న తరువాత ఆంధ్రదేశమునకు మరల వచ్చి, నాకు అభిమతమగు స్కీములను అమలుచేయు బ్రయత్నించెదను.

కలకత్తాలో నేడు మళ్లీ విమానదాడి హెచ్చరిక

కలకత్తా, డిశంబరు 16:—

నేటిదినం డిసెంబరు 16 తేదీ ఉదయం 11-45 కుకలకత్తాలో విమానదాడిహెచ్చరిక జరిగెను. 45 నిమిషముల యనంతరముశత్రు విమానము లన్నియు వెళ్లిపోయినట్లు మరల హెచ్చరిక జరిగెను. బాంబులు పడినట్లు తెలియలేదు. అని ఈస్టరను కమాండు సమష్టి యుద్ధ కార్యాలయమువారు ప్రకటించిరి.

గర్భవతులును, పాలిచ్చు తల్లులును ఎట్టి ఆహారమును తినవలెను.

ప్రతి గర్భవతియు కొన్ని విషయములను ప్రత్యేక జాగరూకతతో గమనించవలెను. చాల ప్రధానమైన అట్టి విషయములలో ఆహార మొకటి. మలబద్ధమును చేయునట్టియు, సులభముగా జీర్ణమగునానట్టి పదార్థములతో గర్భవతియొక్క జీర్ణశక్తికి హెచ్చుశ్రమ నివ్వగూడదు. ఆమెఆహారము యథాతథముగా నుండి, పుష్టికరమై తేలికగా జీర్ణము కావలెను.

ఎల్లెడల డాక్టర్లును, నర్సులును బాలింతలకు తత్తుల్యమైన ఆహారముగా హార్లిక్సును కనుగొనిరి. పిల్లలకు పాలీయగోరు తల్లికి హార్లిక్సు అమూల్యమైన ఆహారము. పోషణకు బలయు పదార్థములన్నియు దాని యందుండుటచే, హార్లిక్సు తల్లిపాలను అభివృద్ధిచేయును. హార్లిక్సు క్షీణించుచున్న శక్తిని, నీరసించిన నరములను పునరుద్ధరించును. ఎంతో రుచ్యమైన దగుటచే, ఎట్టి మందమైన ఆకలినైనను హార్లిక్సు ప్రజ్వలింపజేయును. నేడే హార్లిక్సును మీ మామూలు కిమిస్టులనుండి గాని, స్టోరునుండి గాని తెచ్చుకొనుడు.

హార్లిక్స్ సరియైన పోషణకు

No. H. 4146

బుడమేరు ప్రాజెక్టు ప్రాంతము
శ్రీ యస్. వి. రామమూర్తి గారు సందర్శించారు

బెజవాడ, డిశంబరు 16:—

మదరాసు ప్రభుత్వ అగ్రైజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు యీవాళ ఉదయం బెజవాడకు యేతెంచిరి. మైలవరంసమీపమున బెజవాడ తిరువూరురోడులో యిక్కడికి 26 మైళ్లదూరమునున్న బుడమేరు ప్రాజెక్టుప్రాంతమును వారు యీదినం వెళ్లి చూచిరి. చీఫ్ ఇంజనీరు రావు బహదూర్ యస్. గోవిందరాజులు అయ్యంగారు, సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ జోసఫ్, ఎక్జిక్యుటివు ఇంజనీరు శ్రీ బుచ్చిరాజుపంతులు, బుడమేరు ప్రాజెక్టు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ డి. నారాయణరావుగార్లు శ్రీ రామమూర్తిగారి వెంట వెళ్లిరి.

బుడమేరుప్రాజెక్టు పూర్తి అనునపుడు సుమారు 86 వేల ఎకరాల పల్లపు భూములు సాగుకాగలవు. బుడమేరులో పంటలవల్ల కైకలూరుతాలూకాలో సుమారు 60 వేల ఎకరాల భూములు నీళ్లలో మునిగిపోవుట కూడా యీ ప్రాజెక్టు పూర్తి అయినమీదట జరుగదు. ఇప్పటికి తయారైన ప్రాజెక్టు స్కీము ప్రకారం బుడమేరునది పశ్చిమ తూర్పుశాఖలకు అనకట్టలు కట్టి చెన్నరావకంటద్దను, నాగులేరుద్దను రిజర్వాయర్లు కట్టి ఆ రెండు రిజర్వాయర్లనుండి తూర్పు పడమరలందు కాలువలు త్రవ్వి యీ రాళ్లపనీరు బుడమేరునదికి పోకుండా చేయబడును. ఆనదిని బెజవాడకు 5 మైళ్లదూరమున గల గుంటుపల్లివద్ద కృష్ణానదిలో కలుపబడును. ఈ స్కీముమీద బుడమేరునది పొడవు సగమునకు తగ్గును.

ఆసాములో విమాన ప్రమాదం
12 మంది చనిపోయారు

న్యూఢిల్లీ, డిశంబరు 15:—

ఆదివారంనాడు ఆసాములో ఒక అమెరికను విమానం క్రింద కూలిపడి 12 గురు ప్రయాణికులు ఆ విమానంయొక్క వైమానికులు చనిపోయారని తెలుస్తున్నది.

చనిపోయినవారిలో జనరలు జార్జి మార్షలుగారి మేనల్లుడు కేప్టెన్ వార్నరు మార్షలు అనునతడును "లైఫ్" అను అమెరికను పత్రిక యుద్ధవిలేఖరి లూసిస్ లభాట్ గారును ఉండిరి. ఈ ప్రమాదం శత్రువర్యల్ల జరిగినదికాదు.

'W' బ్రాండు
హాల్లర్ బ్లేడ్సు (కత్తులు)
నెం. 1 & 2
బియ్యం హాల్లరులకు తగినవి
రెడి-స్టాక్.
సోల్ ఏజంట్లు:—
మార్షల్ సన్స్ అండ్ కో.,
(ఇండియా) లిమిటెడ్.
మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీయర్సు,
మార్షల్స్ బిల్డింగు, :: మద్రాసు.

త్వరలో! తెనాలిలో
'శ్రీ దేశోద్ధారక అనాథాశ్రిత సదనము' తెలుపబడమున్నది.
యం.వి.ఆర్. కృష్ణశర్మ, కార్యదర్శి.

నోటీసులు

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
స్మాల్ నెం. 274 of 1943

వాది:—తొమ్మండ్ల వెంకట నర్సయ్య, కర్నూలు.

ప్రతివాది:-ఎక్కిగజపతిరావు నాయుడు, సాకిన్ తణుకు.

ఈ నెంబరులో వాదికి ప్రతివాది 12-6-1940 తేదిన వ్రాసి యిచ్చిన ప్రాంసరీ తాల్కు అస్సలు వక్కటి రు. 271-8-0 లు రావలయునని దావా దాఖిల్ చేయబడి వాయిదా 21-12-1943 వేయబడియున్నది. ప్రతివాదికి ఛాదం వున్నయడల హాజరయ మన్వి చేసుకోవలెను. లేని యడల యక్సు పార్టిగా తీర్పు అవునని తెల్పడమయింది.

టి. రామయ్య,
వాది వకీలు.

అనంతపూరు డిస్ట్రిక్టుబోర్డు

అనంతపురం డిస్ట్రిక్టుబోర్డు క్రింద నున్న ఆయుర్వేద వైద్యశాలలకు 1944-45 సం॥కు ఇండియన్ ఔషధములు సరఫరా చేయుటకుగాను అర్హులు కాబడిన ఆయుర్వేదిక్ ఫార్మసీలనుండి టెండర్లు 20-1-44 మ॥ 8 గంట లకు కోరబడుచున్నవి. అయిదు రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసికొన్న యెడల పరతులు కాపీలు, టెండరు ఫారములు, సప్లయి చేయబడును. టెండరుకవరుమీద "ఆయుర్వేద ఔషధములు సప్లయి చేయుటకు టెండరు" అని వ్రాసి సీలుచేసి స్వయముగాగాని, రిజిష్టర్డు పోస్టుద్వారాగాని అందజేయవలెను.

డి॥బో॥ఆఫీసు
అనంతపురము
11-12-43
(సం.) పి. లక్ష్మయ్య,
ప్రెసిడెంటు.

ప్రకటన

బందరు తాలూకా చినగొల్లపాలెం కాపురస్తులు యార్లగడ్డ వీరాస్వామినాయుడుగారి కుమార్లు (1) రామస్వామి (2) యీ కృష్ణమూర్తిగార్ల instructions ప్రకారము అడ్వకేటు పట్టూరి సుబ్బారావు చేయుప్రకటన.

మా క్లయింట్ల తండ్రిగారైన యార్లగడ్డ వీరాస్వామిగారికిన్ని, మా క్లయింట్లకు వారి మైనరు సోదరునకు నున్ను పూర్వార్జితమైనట్టియు జాయింటుకుటుంబాస్తులలో కొంత ఆస్తిని మాత్రం పంచుకొని మిగతా కొన్ని ఆస్తులను పంపిణీ చేసుకొనక నిల్వయుండియున్నవి. సదరు ఆస్తులుకూడా పంపిణీ చేయవలసినదిగా మా క్లయింట్ల తండ్రిగారిని కోరడమైనది. మా క్లయింట్ల జాయింటు కుటుంబమునకు యితరులవల్ల రావలసిన బాకీలేగాని, లోకులకు యివ్వవలసిన బాకీలు యేమిన్ని లేవు. సదరు బాకీదార్లు మా క్లయింట్ల అందరికి చెల్లించవలసియుంటుంది. సదరు జాయింటు ఆస్తులను విక్రయించుటకుగాని తాకట్లు వగయిరాలు పెట్టుటకుగాని మా క్లయింట్ల తండ్రిగారికి వొక్కరికి హక్కు లేదు. అట్టివి వారు జరిపియెడల మా క్లయింట్లను యెంతమాత్రము బాధించవు. అట్టివి చెల్లవు. ఇటీవల మా క్లయింట్లకు తెలియకుండా, యింటేరు గ్రామములోని యి 178-57 సెంట్ల భూమిని మా క్లయింట్ల తండ్రిగారు బందరు కాపురస్తుడు కంటేటి సీతారామయ్య, పొండ్రాక కాపురస్తుడు దినవహి భానుమూర్తిగార్ల పేర లాలోచిగా వొక క్రయదస్తావేజును కల్పన చేసినట్లు తెలియవచ్చినది. సదరు దస్తావేజు మా క్లయింట్లను వారిమైనరు సోదరుని యెంతమాత్రము బైంధుచేయదు. ఆస్తులు మా క్లయింట్ల స్వాధీనములోనే యున్నవి.

అడ్వకేటు,
మచిలీపట్నం
14-12-43
(యార్లగడ్డ రామస్వామి & కృష్ణమూర్తిగార్ల తరఫు)
అడ్వకేటు పట్టూరి సుబ్బారావు.

బహిష్టు—నెలలుతరలడిగా నిలిచిపోయినచో 'కిరు మా 8' (రిజిస్టర్డు) మాని లేకుండా, యథాప్రకారం ఋతుస్రావమునుచేకార్చును. సంతానసిద్ధికూడా కలిగిస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండిజ్వరములకు ప్రత్యేకమందు రూ. 5/- వి పి. అ. 12 వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M, A.)
Tollygunge, Calcutta.
స్టాకిస్టులు:—నెల్లిరత్ బ్రదర్సు, గుంటూరు.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాదు

ఘనసారిపిండి
ఎరుపు, పసిమి, తెలుపుగల శెగలు, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా శెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరి దేపి, నెల్లూరుజిల్లా

ప్రకటన

మంగళగిరిలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంత బాధ్యత పై అమ్ముటకు శ్రీ వి. సీతారామయ్య గారిస్థానే శ్రీ బి. నారాయణగారిని మా న్యూస్ వెండరుగా 16-12-43 నుండి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటిలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ షష్ఠి 1943 నం॥ డిసెంబరు 17 శుక్రవారం

శు॥ మ పూర్తి షష్ఠి తె 6 29 వర్జ్యం సా 5-10 ల 6-56 కు.

బ॥ షష్ఠి డిసెంబరు 18 శనివారం

శ॥ మ ఉ 7-47 పూర్ఇ పూర్తి వర్జ్యం మ 3-21 ల 5-7 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ పంచమి గురువారము

నూతన వ్యవస్థ

ప్రతిభావంతుడైన ఒక పాశ్చాత్య రచయిత, యూరోపియను దేశీయులు సాధించిన యంత్ర సదుపాయములను, సంపత్తును గురించి ఒక భారతవైజ్ఞానికి ప్రగల్భములు కొట్టుచూ వర్ణించసాగెనట. అపుడు భారతీయుడు చిరునవ్వుతో "అవును మీరు ఆకాశంలో ఎగరగలరు; నీటి అడుగున ప్రయాణం చేయగలరు. కాని భూమి మీద నడవటం మాత్రం మీకు చేతకాదని" జవాబు చెప్పెను. ఈ సమాధానము యొక్క అంతరార్థము ఆ పాశ్చాత్యుడు గ్రహించియుండకపోడు. విద్యయొక్క పరమావధి మానవుని సత్ప్రవర్తకునిగా చేయుట తప్ప మరొకటి కాదని ఎమెర్సను పండితుడు చెప్పియుండెను. మానవుని భావసంపద, మనోవైఖరి, ప్రవర్తన అతను గ్రహించే విద్యని పురస్కరించుకొని యుంటుంది.

అందువల్లనే కాశీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులయిన శ్రీ సర్ సర్వేపల్లి రాధాకృష్ణనుగారు హైదరాబాదులో జరిగిన భారత విశ్వవిద్యాలయ పంచమ సమావేశ అధ్యక్షత ఉపన్యాసములో యుద్ధానంతరం శాంతియుతమైన జీవితం ఏర్పడటానికి విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు చేయవలిసిన కృషి ఎక్కువ అని "విజయ ఫలితము నిస్పృహకు దారితీయకుండా ఉండవలెనన్న, యుద్ధానికి పూర్వము దేశముల మధ్యయుండే భావసంబంధములను, వాంఛలను అరికట్టవలసియున్నది. మన రాజకీయ, ఆర్థిక సంస్థలను పునర్నిర్మించి, మానవ స్వభావమును విద్యద్వారా మార్చవలసియున్నది." అని చెప్పియుండిరి. శ్రీ రాధాకృష్ణనుగారు ప్రస్ఫుటించిన విషయములు, భావరహితమైనవనిగాని, ఆచరణ దూరమైనవని గాని ఎవరును, చెప్పజాలరు. ఈ యుద్ధము ముగిసి, కొన్ని సంవత్సరములైన తరువాత తిరిగి మానవజాతి సంగ్రామ జ్వాలలయందు తగుల్కొనకుండ తప్పించుకొనవలెనన్న నాయకులన్నవారు తమ పూర్వభావములను, వదలి వినూత్నమైన భావములతో తమ సంస్థలను సృష్టించవలసియున్నది. లేని యెడల శాంతి అన్నది మృగ్యమవుట తథ్యం. ఈ మహాసంగ్రామమయిన పిమ్మట కూడా ప్రధాని చర్చిలు ప్రకటించినట్లు బ్రిటిషువారు తమ సామ్రాజ్యాన్ని మూట కట్టుకొని కూర్చోవలెనంటేనూ, ఎవరికున్న పాలిత ప్రదేశాలు వారు అలాగే అట్టే పెట్టుకోవలెనంటేను ఇంత యుద్ధమూ ప్రయోజనమాలినదయి విజయంవచ్చినా, శాంతి మాత్రం దూరమవుతుంది. కడచిన సంగ్రామం, ప్రజాస్వామ్య రక్షణకోసం నిర్వహించబడుతున్నదని యుద్ధకాలంలో దిక్కులు మ్రోగునట్లు చెప్పిరి. తీరాయుద్ధం ముగిసిన తరువాత తను సంపదలను పెంపొందించుకొను ఆలోచనతో శాంతిస్థాపనచేయ ప్రయత్నించుటచే, శాంతి స్థాపన జరుగకపోవుటయే గాక, ఆ ఏర్పాటులు రెండవ యుద్ధమునకు కారణమైనది. భారత దేశం కూడ తన స్వరాజ్యవాంఛ ఈడేర్చబడునని, యుద్ధనిర్వహణానికి సంపూర్ణ సహకార మొసగినది. కాని భారత స్వాతంత్ర్యసమస్య నాటికీ, నేటికీ పరిష్కార మార్గం లేకుండా పడి ఉన్నది. కాబట్టి శ్రీ రాధాకృష్ణనుగారు నుడివినట్లు విజయసాధకులైన వారు పాత భావములను వదలి, నూతనదృక్పథములో సమస్యలను పరిష్కరించవలసి యున్నది. కడచిన సంగ్రామానంతరం అవలంబించిన పద్ధతులనే అవలంబించిన బ్రిటిషు విదేశాంగ మంత్రి ఆంథోని ఈడెను గారు జర్మనీని ఓడించి జపానుతో సమాధానపడిన మరొక యుద్ధమునకు ఎలా దారితీసినట్లవునని నారో ఇది కూడ మరొక యుద్ధమునకు దారి తీసినట్లవును.

భారతవిశ్వవిద్యాలయాలు తమ విద్యావిధానముల ప్రమాణమును, ఘనతను పెంచవలయునని తెలుపుచు, వైజ్ఞాని కైక్యతనూ, సంఘీభావమును పెంపొందించే విధి కూడ వారిపై నుండవలెనని శ్రీ రాధాకృష్ణనుగారు చెప్పినది ఆ యా విశ్వవిద్యాలయ అధికారులు గమనించదగినది. నూతన ఆదర్శముల ననుసరించి నూతన వ్యవస్థలు నిర్మించవలెనన్న ఆభావములను తిరస్కరించకవాటిని సంబాళించుకొన్న వ్యక్తులు కావలసియున్నది. విశ్వవిద్యాలయములు, పాఠశాలలు, స్వభావమును దిద్ది, మనస్సును సుశిక్షణచేయు సాధనములు. ఈ రెంటినక్రమమైనపద్ధతి ననుసరించి చేసినగాని, అవసరమైన సాంఘిక దృష్టి ఏర్పడజాలదు. ప్రస్తుతము మన దేశ విద్యావిధానము, విశ్వవిద్యాలయములు ఎంత వరకు ఈ దృష్టితో పనిచేయుచున్నవో చెప్ప నవసరములేదు. మన పాఠశాలలో చిన్న తరగతుల విద్యార్థులకు ఇపుడు బోధించే భారత చరిత్రను మార్చితే చాలు, మన దేశంలో సాంఘికసమన్వయ అనేది ఉండదని ప్రజ్ఞావంతుడైన ఒక ముసిలిమి నాయకుడు అభిప్రాయ మిచ్చెను. ఇతరులు "మీరు (భారతీయులు) ప్రజాప్రభుత్వానికి తగరు. మీలో సాంఘిక విద్వేషాలున్నాయి. మీ దేశానికి దండయాత్రభయం పెరిగినప్పటికీ మీలో ఐకమత్యం రాలేదని" ఇతరులు ఆక్షేపించుతున్న ఈ ఆక్షేపణలలో నిజమేమన్నాయుంటేదానికి కారణం దేశ పరిస్థితులకు సంబంధంలేకుండా పెరిగిన ప్రస్తుత విద్యావిధానమేనని సర్ రాధాకృష్ణగారన్నారు. కాబట్టి మన విద్యావేత్తలందరు ఈ సూత్రమును గమనించెదరుగాక.

పిహామెను చైనాసేనల వశమైనది

చుంకింగు, డిశంబరు 15:—

హునాను పరగణా ఉత్తర భాగంలోని పిహామ్మెను చైనాసేనల వశమైనది. కనుక చైనాసేనలు చాంగ్షానుంచి ఉత్తరంగానున్న తూర్పుగాను 12 మైళ్ళ దూరంలోకు పోయెను. ఆ ప్రాంతంలో జపానుసేనలు పూర్తిగా రూపు మాపబడెను.

93 సెక్షను క్రింద గవర్నరు బాధ్యతలు

బొంబాయి గవర్నరు వివరణ

బొంబాయి, డిసెంబరు 12:—

పదునాల్గు సంవత్సరములు పార్లమెంటు సభ్యుడుగా నుండిన బొంబాయి గవర్నరు సర్ జాన్ కాల్విల్లీగారు నేటి సాయంకాలము రోటరీ క్లబ్బులో నుపన్యసించుచు, ఇండియా ఆక్టు 93 సెక్షను ననుసరించి బాధ్యతలను నిర్వర్తించుచున్న రాష్ట్రీయగవర్నరు విధులను గూర్చి ఈ క్రిందివిధముగా చెప్పిరి:—

93 సెక్షనును అమలుచేయుటకు గల కారణములనుగూర్చి నే నిప్పుడు ప్రస్తావింపను. ఈ సెక్షనుక్రింద కార్యభారము వహించుచున్న గవర్నరు పూర్వప్రభుత్వము అవలంబించుచుండిన కార్యవిధానమును కొంతవరకు సాగించుటవసరమనియూ, ప్రజలచే సక్రమముగా నెన్నుకొనబడిన ప్రభుత్వము మరల నేర్పడువరకు వేచియుండక దైనందిన ప్రజాక్షేమమున కవసరమగు పనులు చేయుచుండవలెననియు నా యభిప్రాయము ప్రస్తుత బొంబాయి ప్రభుత్వ మీవిధానమునే అవలంబించుచున్నది. ప్రజాక్షేమమునకై అనేక స్కీములను మేము అమలుపరిచితిమి. ఇంకా అనేకస్కీములను అమలు చేయబోవుచున్నాము. ప్రభుత్వముయొక్క కార్యనిర్వహణాధికారములన్నిటిని తలదాల్చిన గవర్నరు గొప్ప భారము వహించుచున్నాడని చేరగా చెప్పనవసరములేదు.

సుఖమైన పని కాదు

రాష్ట్రీయ గవర్నరు ఉద్యోగము పని లేకుండ జీతము లభించు ఉద్యోగముకాదు. ఇంతకంటె తేలికయైన పనులలో చేరియుండినచో కీ॥ శే॥ బ్రాబోరన్ ప్రభువు, కీ॥ శే॥ సర్ జాన్ హెర్బర్టు యిప్పుడు జీవించియుండెడివారని తలతును. ఐనను ఈపని చాల మనోహరమైనది. ఈ ఉద్యోగము నంగీకరింపవలసినదని ఒక సంవత్సరముక్రిందట నన్ను కోరినప్పుడు యిట్టిపనిలో నుండుట నా ఆశయము కాదని చెప్పియుంటిని యుద్ధము జరిగినంతవరకు సేనలలో పనిచేసి, తిరిగి పార్లమెంటులోచేరి బ్రిటను పునర్నిర్మాణమునకై కృషిచేయుట నా ఆశయమై యుండెను. రాబోవు కొలది సంవత్సరములలో భారతదేశభవిష్యత్తు నిర్ణయ మగునని తలచుటచే ఈ బాధ్యతను తలదాల్ప గర్వించితిని. ఈ కాలములో భారతీయులు అనుకూలభావనమున మెలగి భారతదేశమునకు గొప్పదశ చేకూర్చెదరని యెంచియుంటిని.

బహుమతి యుద్ధ బాండ్ల స్కీము

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 14:—

చిన్న పెట్టుబడిదార్లు యింకా దాచుకొనియుండే ద్రవ్యమును ఆకర్షించేందుకు ఇండియా ప్రభుత్వము యీ క్రింది బహుమతి యుద్ధ బాండ్ల స్కీము న ఆచరణలో పెట్టదలచియున్నట్లు ప్రకటన వెలువడుచున్నది.

1944జనవరి 15వ తేదీమొదలు మళ్లీ ప్రకటనమూలమున దెలిపేవరకు ఇండియా ప్రభుత్వంవారు వడ్డీ లేనట్టి 15 ఏండ్ల 1949వ సం॥ బహుమతి యుద్ధ బాండ్లు జారీ చేస్తారు. ఆ బాండ్లు 1949 సంవత్సరంలో అసలు ధరయొక్క పైకం తిరిగి చెల్లించివేయబడును.

ఈ బాండ్లు యెక్కరీపేరిట జారీచేయబడకుండా ఎవరిచేతిలో నుండునో అతనికి చెందినవై యుండును. అట్టిబాండ్లు రూ 100 రూ 10 మొత్తాలకు జారీచేస్తారు. వాటికి వడ్డీయుండదు. అయితే ప్రతి అర్ధ సంవత్సరానికీ టిలాటరీజరుగును. ఈ బాండ్లలో రెండు సీరీసులు వుండును. 100 రూపాయల లక్షు ప్రైజులు అనగా ఒక కోటిరూపాయలకును, 10 రూపాయల బాండ్ల ప్రైజులు ఒక లక్షు రూపాయలకును లాటరీ జరుగును.

ఈ లాటరీ ప్రతి జనవరి 15, జూలై 15 వ తేదీలందు 1944 సంవత్సరంనుండి 1945 జనవరి 15 వ తేదీవరకు జరుగును.

లాటరీలో గెలిచేవారికి రూ. 100 బాండ్లు కొన్నవారికి మొత్తం ఒక లక్షరూపాయల బహుమతి, 10 రూపాయల బాండ్లు కొన్నవారికి మొత్తం రు. 10 వేలు బహుమతిగా పంచిపెట్టబడును.

ఈ బహుమతి ధనమునకు ఆదాయపన్ను వుండదు. రు. 10 బాండ్లు కొనేవారికి బహుమతిధనము రొక్కముగా యివ్వబడును. 100 రూపాయల బాండ్లు కొనేవారికి బహుమతి ధనము సగము రొక్కముగాను మిగత సగము యుద్ధబుణపత్రాలుగాను యివ్వబడును.

రష్యాయుద్ధం

రష్యనుసేనల నూత్న విజృంభణ

చెర్కాసీకి దక్షిణంగా రష్యనుసేన

మాస్కో, డిశంబరు 15:—

రష్యనుసేనలు మోగైలూ కాను ఆక్రమించినవని రష్యను ప్రభుత్వం ప్రకటించింది. చెర్కాసీనుంచిన్ని, క్రెమెంచెగ్గునుంచిన్ని బయలుదేరిన రష్యనుసేనలు నీపరునదీతీరమువద్ద కతికికొనుటకై పోతున్నవి. ఈరీతిగా ఆ రెండుసేనలును ముందుకు పోయి కలిసికొన్నవి.

చెర్కాసీలోని జర్మను కుతంత్రపైనికులను నిశ్శేషులనుచేయుటకు తీసికొనిపోతున్నారు. చెర్కాసీకి 15 మైళ్లు నైరృతిగా స్మేలా అను పట్టణమున్నది. అపజయము పొంది పారిపోవుచున్న జర్మను పైనికులు స్మేలావద్దకు చేరుతున్నారు. కాని ఆగ్నేయదిశనుండి వచ్చుచున్న రష్యనుసేన స్మేలాను పెక్కువైపులుగా ఆవరించి అరికట్టుటకు సిద్ధముగా ఉంది. జ్నామెంకా-మేలా రైలుమార్గమువద్దనుండి దక్షిణంగా 80 మైళ్లలోనున్న నోవో మిరోగాడు అన చిన్నపట్టణమువైపుకు ఆ రష్యనుసేన పోవుచున్నది.

రష్యనుల కొత్తవిజృంభణ

నీపరువలయములోని క్రివోగ్రాడ రంగంలో రష్యనుసేనలు కొత్తగా కొన్ని దండయాత్రలను సాగించి విజృంభిస్తున్నవనిన్ని, వైటురస్కీలోని క్లోబినవద్ద కొంత కాల్బలంతోను టాంకు దళముతోను రష్యను లొక దాడి సాగించిరనిన్ని జర్మను ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

పోలండుతో రష్య-జెక్ సంధి

జెక్ మంత్రి ఆహ్వానం

లండను, డిసెంబరు 15:—

సోవియట్ రష్యా-జెకోస్లావికియా ఒడంబడిక ననుసరించి రెండు దేశములు పోలండుతో ఒక సంధికి ఒడంబడడానికి సిద్ధంగా వున్నవని ప్రకటిస్తూ, సంధినామలబల మాట్లాడుకొనడానికి రమ్మని జెక్ విదేశాంగమంత్రి నేడు పోలండు ప్రభుత్వాన్ని ఆహ్వానించాడు.

ఒక రాజ్యాంతర్గతవ్యవహారంలో మరొకటి జోక్యం కల్పించుకోవడం కూడదు. ఒడంబడికల స్వాతంత్ర్యములకు భంగము కలుగకుండ రీతిని ఉభయులు వర్తించుకోవలెను. ఈసూత్రములపై ఆధారపడి ఒడంబడిక వుంటుందని జెక్ మంత్రి సూచించాడు.

ఇందు విషయమై చర్చించడానికి నేడు సమావేశం కావలసిన పోలండు మంత్రిమండలి సమావేశం ప్రధాని అస్వస్థతకారణంగా వాయిదా పడినది. రష్య-జెక్ సంధిపై త్వరలో అధికారరీత్యా పోలండు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని తెలుస్తున్నది.

టర్కీ యుద్ధంలోదిగదు

రాయిటర్ విలేఖరివ్యాఖ్య

అంకారా, డిశంబరు 15:—

అంకారాలో టర్కీ ప్రజాపతి సమావేశం మూడుగంటలసేపు విదేశాంగ వ్యవహారాలు చర్చించి, విదేశాంగమంత్రి కెయిరోలో జరిగిన చర్చలను సభ్యులకు వివరించాడు.

రాయిటర్ ప్రత్యేక విలేఖరి అభిప్రాయంలో టర్కీ అదర్శములు మిత్రమండలికే అయినప్పటికీ మిత్రరాజ్యములతో బాటు మిలిటరీ చర్యలకు దిగదు.

టర్కీ యుద్ధప్రవేశం

నూరుదినాల్లో తథ్యమని

ఒక పత్రికా విలేఖరి జోస్యం

న్యూయార్కు, డిశంబరు 15—

"నూరుదినములలోగా టర్కీ యుద్ధంలో దిగుతుంది. ఇది నాదృఢ నిశ్చయమే కాక, టర్కీ ప్రైజ్యాన్ని టర్కీ ప్రభుత్వం టర్కీ ప్రజలను ఎరిగిన పలువురు యుద్ధ విలేఖరుల అభిప్రాయమైవున్నది" అని 'న్యూయార్కు టైమ్స్' విలేఖరి క్రెబాక్ నేడు ప్రకటించాడు. ఆయన ఇప్పుడే టర్కీనుండి తిరిగి వచ్చాడు.

బల్గేరియా యుద్ధ విరమణ?

న్యూయార్కు, డిసెంబరు 15:—

రష్యాద్వారా శాంతిసూచనలను బల్గేరియా చేసిందనీ, కాని మిత్రమండలి వాటిని అంగీకరించలేదనీ 'న్యూయార్కు టైమ్సు'లో నేడు ప్రకటించాడు.

బల్గేరియా ప్రజానాయకులు కొందరు శాంతిప్రతిపాదనలతో టర్కీ వస్తారని అంకారాలో వదంతులు ప్రబలివున్నవని టర్కీనుండి నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ విలేఖరి రేడియోద్వారా ప్రకటించాడు.

జర్మనీని ఓడించువరకు రష్యా నిలువబడును

ఆస్ట్రేలియా ప్రధాని ప్రసంగం

సిడ్నీ, డిసెంబరు 15:—

ఆస్ట్రేలియా ప్రధానియగు కార్టిను గారు ఆస్ట్రేలియా కార్మికపక్ష సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

బ్రిటిషు సామ్రాజ్యంతోను, ఇతర మిత్రరాజ్యాలతోను ఆస్ట్రేలియా ప్రభుత్వం కలిసిమెలిసి వ్యవహరించనియెడల, ఆస్ట్రేలియా ప్రభుత్వం ఏకాకిగా జపానును ఓడింపజాలదు. మార్షలు స్టాలిను జయాపజయాలను నిర్ణయించుటకు చాలావరకు సహాయభూతుడు కాగలడు.

ఇటీవల రూజువెల్టు, చర్చిలు, స్టాలిను సమావేశం జరిగింది. ఆసమావేశ సంప్రతింపుల ఫలితంగా ఒకనిశ్చయం నిర్ధారణయైనది. రష్యాసరిహద్దులలోనుండి జర్మను సేనలు తరిమివేయబడునంతవరకు మాత్రమే జర్మనీతో రష్యా యుద్ధము చేయుటకు సంకల్పించుకొనలేదు. జర్మనీ పూర్తిగా ఓడింపబడేవరకున్ను రష్యా ఈయుద్ధములో జర్మనీకి ప్రతిపక్షిగా నిలవబడుట కంగీకరించింది.

సర్ ఆస్వాల్డ్ మాస్లీకి మంత్రి హెచ్చరిక

ఫాసిస్టునాయకుని విడుదల మారిసన్ సమర్థనము

లండను, డిశంబరు 15:—

బ్రిటిష్ ఫాసిస్టునాయకుడు సర్ ఆస్వాల్డు మాస్లీ తిరిగి దేశరక్షణకు భంగకరమగు రీతిని ప్రవర్తింపయత్నిస్తే, నిర్దాక్షిణ్యంగా చర్య గైకొనబడునని నేడు రాయిటర్ విలేఖరితో బ్రిటిష్ హెర్బర్టు మారిసన్ ప్రకటించాడు.

యుద్ధకోసం త్యాగంచేస్తున్న కార్మికులదృష్టిలో, దేశమంతటిదృష్టిలో మాస్లీ తత్వం హేయం గనక దేశరక్షణకారణంగా అతడిని నిర్బంధించివుంచడమే ఉచితంగాదా అన్నప్రశ్నకు మంత్రి మారిసన్ ఇలా ప్రత్యుత్తర మిచ్చాడు: "పార్లమెంటుభావన ఇదే గనక అయితే, తత్వీధంగా శాసించమనండి. దాని కిపుడు దేశీయశాఖామంత్రి కట్టుబడి వుంటాడు. కాని అట్టిశాసనం యూర్తీభవించిన యూకబలం అనక తప్పదు."

మాస్లీ ధనవంతుడనీ, పలుకుబడిగల గొప్ప కుటుంబాలకు సంబంధీకుడనీ ప్రభుత్వం ఆయనను విడుదలచేసిందని అంటారా అన్నమాటకు మంత్రి మారిసన్ ఇలా అన్నాడు: "ఛీ! ఛీ! మాస్లీ భాగ్యం నాకు కృణ్ణప్రాయం. అయన గొప్ప కుటుంబాలకు సంబంధీకుడైతే కావచ్చు, పెద్ద తరగతులవారి ఒత్తిడికి లోబడేవాణ్ణి నేను కానని కన్నెరిగిన వారందరూ ఎరుగుదురు."

విదేశాలలో మాస్లీవిడుదల అపార్థమవుతున్నదే మోనన్న సూచనకు ప్రత్యుత్తరంగా మంత్రి మారిసన్ ఇలా అన్నాడు: "ఇలాగా మన అభిప్రాయాలు అపార్థంకావడం ఇది ప్రథమంకాదు. మొదట మొదట తప్పుగా మనలను గురించి అనుకోవడం, చివరకు తిరిగి మనసుమార్చుకోవడం సర్వసాధారణమైపోయింది. కనకనికరులేదు."

అమెరికా రైల్వేకార్మికుల సమ్మె

అమెరికాప్రభుత్వ సంకల్పం

క్లీవులాండు, డిసెంబరు 15:—

అమెరికాలో అయిదు పెద్ద రైల్వే కార్మికసంఘములు డిసెంబరు 30 వ తేదీ నుండియు సమ్మె చేయవలెనని నిశ్చయించినవి. వారికి జీతములు హెచ్చించవలెనని కోరుతున్నారు. 350 వేలమంది రైల్వే కార్మికులు సమ్మెచేసినట్లయితే, రైల్వేలన్నింటిని అమెరికాప్రభుత్వమే వశపరచుకొనును. రూజువెల్టు ఉత్తరాఫ్రికా ప్రాంతమునుండి అమెరికాకు తిరిగి రాగానే యీ రైల్వే కార్మికుల జీతాల హెచ్చింపు విషయమై ఆలోచించును.

జపానుకు ఇది పరీక్షా సంవత్సరం

జపాను ప్రధానియువన్యాసం

టోకియో, డిసెంబరు 15:—

జపానుప్రధానమంత్రియగు జనరల్ హెడ్‌కిటోజో నేడు బుధవారం జపాన రేడియోలో ఇట్లుపన్యసించెను:—

ఈ యుద్ధంలో జపాను గెల్చునో ఓడునో యీ సంవత్సరం నిర్ధారణ కాగలదియున్నది. ఇక జరుగబోయే యుద్ధంలోనే జపానుప్రభుత్వానికి చాలా చిక్కులు కష్టములు కలుగవలవు. కాని, ప్రజలతోడ్డాటుతో జపానుప్రభుత్వం యుద్ధం చేయుటకు స్థిరసంకల్పంతో ఉన్నది. రాబోవు సంవత్సరమే జపానుకు విజయప్రదమైన సంవత్సర మగునట్లొనర్చెదము. 1944 సం॥లో ప్రజలతోడ్డాటు ప్రభుత్వానికి ఎక్కువగా కావలెను.

స్థానిక వార్తలు

మదరాసు, డిశంబరు 16:—

బళ్ళారి సెంట్రలు జెయిలులోనున్న వైదీల శిక్షలను సవరించుటకు నియమింపబడిన స్థాయిసలహాసంఘం సభ్యులుగ రెవ. బ్రౌనుగారిని ప్రభుత్వంవారు నియమించిరి.

గిండికింగు ఇన్‌స్టిట్యూటునందు గ్లూకోసు ద్రవం 20 సి. సి. అంపూల్సు 10 సి. సి. అంపూల్సులో తయారుచేసి స్థానికసంస్థల వైద్యశాలలకు యిచ్చుటకు ప్రభుత్వంవారు అంగీకరించిరి

గౌ॥ సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు

ఇండియాప్రభుత్వసభ్యుడు గౌ॥ సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారి రీవాళ ఉదయం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో ఢిల్లీ జఫ్లిరి. ప్రభుత్వాధికారులు ఉద్యోగస్తులు వారికి ప్లేటుఫారంలో వీడ్కోలు లొసగిరి.

శ్రీ గీతగోవింద-మహాకావ్య కాలక్షేపం

డిశంబరు 19 వ తేదీ ఆదివారం మొదలు ప్రతిదినం ఉ. 7-30 నుండి 9-30 గం॥వరకు శ్రీ జయదేవస్వామి విరచితమైన శ్రీ గీతగోవిందమహాకావ్య మనెడు అష్టపదులను తాత్పర్యార్థంతో బ్రహ్మశ్రీ కే. రాజగోపాలరావుగారు నెం. 24 నారాయణ మొదలి వీధిలో కాలక్షేపం జరుపుతారు.

కిరసనాయిలు రేషనింగు

మదరాసునగరంలో కిరసనాయిలురేషనింగుసందర్భమున విచారణోద్యోగి వ్యక్తులను, యిల్లు పురిల్లా పెంకుటిల్లా, ఎలక్ట్రికు దీపాలున్నాయా లేవా, ఎన్ని గదులున్నాయి, యెంద రున్నారు, యెందరు విద్యార్థులున్నారు అను ప్రశ్నలడుగవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరవుచేసిరి.

కావలెను

సిగరెట్లు యేజన్సీ
గొప్పరకము సిగరెట్లు, గొట్టం రాగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 8 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)
FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

ఒక్క గంటలో గుణం!
పెర్విటా
ఏకారణముచేతనైనను, ఎంత నీరైన వీర్యమునైనను వజ్రమువలె గట్టిపరచి, స్వప్నమందైనను, మూత్రములోనైనను పోయెడు శుక్లస్రవమును కట్టును. కాళ్లుగాగుట, నడుము నొప్పి, సుంకదోష, భాతుపుష్టి తగ్గుట మొదలగువాటిని నివారించును. వెల రూ. 2-8-0 (వి పి. ఛార్జి ప్రత్యేకం) (శాంపిలు కావలసినవారు 1 రూపాయి పంపిన పంపబడును.)
మెడికల్ ప్రాడక్ట్సు,
నెం. 16 వల్లూరయ్యపిళ్ళ, బాలాజీచెట్టి, మదరాసు.

ప్రతివారికి సహజసిద్ధమైన సుఖ విరేచనకారి
మీరు నీరసముగా నున్నారా? ఎల్లప్పుడు అలసటగా నున్నారా? ముక్కోపిగా నున్నారా? ఆకలి మందగించినదా? తలనొప్పిచే బాధపడుచున్నారా? పిత్తము ఉన్నదా? అజీర్తికలదా? చర్మవ్యాధులచే బాధపడుచున్నారా? అట్లయినచో మీరు మలబద్ధకమువలన బాధపడుచున్నారు. మీకు లిక్సన్ అవసరము.
లిక్సన్ కేవలము వనస్పతి సంబంధమైన సుఖ విరేచనకారి. అది పరిశుద్ధమైనది. అందరు సేవింపవచ్చును. లిక్సన్ మలబద్ధకమును శీఘ్రముగ నివారించును.
LIXEN
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)
ఫ్రయిన్ బిల్డింగ్సు, కలకత్తా.

L.3.i37.

మదరాసులో రాజకీయ సభ జరిపిన నేరం

55 ముద్దాయిలకు శిక్షలు

చెన్నపురి, డిసెంబరు 16:—

డిశం 8 వ తేదీన తిరువల్లిక్కేణి సముద్ర తీరంలో చెన్నరాష్ట్రీయ రాజకీయ సభ జరిపినందుకు అరెస్టు అయిన 55 మంది కాంగ్రెసువాదులపై కేసులో మూడో రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారు నిన్న సాయంత్రం తీర్పుచెప్పిరి. ముద్దాయిలు పోలీసుకమీషనరు లైసెన్సులేకుండా సభ జరిపిన నేరానికి పోలీసుచట్టం సెక్షను 41 క్రింద నిషిద్ధకరపత్రాలు పెట్టుకొనియుండి అక్రమకార్యములు చేయుచు నేరాలకు దేశరక్షణనిబంధనలక్రింద నిందితులుగా మేజిస్ట్రేటు నిర్ణయించి యీ క్రిందివిధముగా శిక్షలు విధించిరి. శ్రీమతి అంజలి అమ్మాళ్ యం. యల్. ఏ. గారికి మొదటి నేరానికి రూ 50 జరిమానా లేదా రెండువారాల విడిపైరు, రెండు మూడు నేరాలకు నాలుగు నెలలవిడిపైరు విధింపబడెను. 1 వ ముద్దాయి శ్రీ వరదరాజులు, 87 వ ముద్దాయి మహ్మద్ ఇబ్రాహీము అనువారికి 4 మాసాల కఠినశిక్ష, రూ 50 జరిమానా, దానిని చెల్లింపకపోతే 2 వారాల విడిపైరును మేజిస్ట్రేటు విధించెను. తతిమ ముద్దాయిలందరికి 3 మాసాల కఠినశిక్ష రూ 20 జరిమానా దానిని చెల్లించకపోతే 2వారాలవిడిపైరూ విధింపబడెను.

ముద్దాయిలనందరిని మేజిస్ట్రేటు 'బి' తరగతిలో నుంచెను.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — నెం. 61228 రు — కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-2-0

రిజిస్టర్డు — నెం. 61228 రు — జేసరిసైజు కమలం 1-కి రు. 0-14-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేసరిసైజు

కమలం 1కి రు. 1 — కమలం 1కి అ॥12

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

సమర్థుడైన వైద్యుని సలహా, ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు - ఈ రెండు సమకూరితే సంపూర్ణమైన శ్రద్ధతో ఆరోగ్యం శీఘ్రంగా కలుగకుండా ఎన్నడూ తప్పిపోదు. గొప్పరకం ఆయుర్వేద ఔషధాలు, సాధనఔషధాలయవారి అన్ని బ్రాంచీలలోను, సెల్లింగు ఏజెంట్లవద్దనూ దొరకును. ఆంధ్రదేశమందలి ప్రతిపట్టణంలో అందరికి ఉచితముగా యిదిగో మంచి వైద్యసలహా దొరకుచున్నది.

సాహిత్యోపాధ్యాయ, కవిరాజ, శ్రీ రాజాని శాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, (గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) బెంగాలులో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, అందరికి ఉచితంగా వైద్యసలహా యివ్వటానికి ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారు. వారి సంచార కార్యక్రమము యీదిగువ తెలుపబడినది.

సంప్రదించు వేళలు: ఉ॥ గం. 8-30 నుంచి గం. 11-30 వరకు మ॥ గం. 3-30 నుంచి సా॥ గం. 6-30 ల వరకు.

20-12-48	కడప:	శ్రీ సుప్తా మెడికల్ స్టోర్సు, వై. వి. వీధి.
22-12-48	నంద్యాల్:	రాజా పెద్ద సుబ్బరాయుడు షాపు.
24-12-48, 25-12-48	కర్నూలు:	కె. ఎస్. కోసగి అండ్ సన్సు, గాంధిచౌక్.
26-12-48	ద్రోణాచలం:	కామిశెట్టి చలమయ్యశెట్టి షాపు.
28-12-48	నరసారావుపేట:	ది ఆయుర్వేదిక్ & అలోపతిక్ మెడికల్ కన్‌సరన్.
29-12-48	చిలకలూరిపేట:	జవహిర్ స్టోర్సు.
31-12-48	చీరాల:	చుండూరు యానాదిశెట్టి షాపు.

ఇట్లాంటి అవకాశం తరచురాదు. దీనిని వినియోగించుకొనండి. జీవితం, ఆరోగ్యంవిషయంలో దిగులుపడకండి. వ్యాధి ఎంత పురాణమైనదైనా, గడ్డుదైనా ఫరవాలేదు. కవిరాజ విశ్వాస్‌గారి సలహాపైన సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధాలను వాడిన మీకు తప్పక నయమగును.

సాధనఔషధాలయపు అధ్యక్షులు:

డాక్టరుజోగీశ్ చంద్రఘోష్, ఎం.ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢక్కా

ఆంధ్ర, దత్తమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోలో ఏజెంట్లు:—

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు

రేపల్లె (గుంటూరు జిల్లా)

లివర్ సరిగా లేదా? రక్తక్షీణమా? చర్మవ్యాధులా?

ఏవియైనను

సాధన ఔషధాలయవారి

శారిబాదిసరస

పుచ్చుకొని దానియొక్క అమోఘమైన గుణాలను గమనించుడు.

నెం. 2

మద్యనిషేధం రద్దుచేయుటం ప్రజలకు మహానర్థం

ప్రభుత్వచర్యపట్ల ఆంధ్రప్రముఖుల అసమ్మతి

తీవ్రమగు ఆందోళన అవసరము

శ్రీ గద్దెరంగయ్యనాయుడుగారు ఎం. ఎల్. ఎ. సెంట్రల్

పాడేండ్లుగ కల్లుపాకలు లేకుండా సుఖిక్షుంగానూ, సౌఖ్యంగానూ వుంటూన్న ప్రాంతాల్లో అధ్వయిజర్ల ప్రభుత్వంకల్లుంగళ్లను తెరవటం చాలా గర్హణీయం. మద్యనిషేధము అమలులోకి వచ్చాక ఆ ప్రాంతాల్లో చాలాసారు సంచారంచేసి, ప్రజలందు వల్ల పొందుతున్న లాభాలను నాకండ్లారా చూశాను. కూలీనాలీచేసుకొనే జనం చెడ్డోపాలలో చెనకేసుకోవటానికి అలవాటుపడ్డారు. కల్లు పాకలు తెరవటానికి ప్రభుత్వం చెప్పిన కారణా లేమాత్రం సమంజసంగా లేవు. దొంగసారాయి నండేవాళ్లని పట్టుకొని శిక్షించటం లేకపోగా, కల్లుపాలను తెరచి ప్రజాక్షేమానికి ప్రభుత్వ భంగం కలిగించినవా రౌతున్నారు. ఈ దురాచారచర్యను రద్దుచేసి ప్రభుత్వం వివేకంతో వర్తించగోరుచున్నాను.

శ్రీమతి కనకవ రావనుబ్బమ్మగారు

కాంగ్రెసు ప్రభుత్వమువారు ప్రజలకు కల్పితమవుతుంటి అత్యుత్తమమును అత్యవసరమును అయినటువంటి మద్యపాన నిషేధచట్టాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ముఖ్యముగ స్త్రీలకు మహోపకారాన్ని జేసర్పిరి. అయితే ప్రస్తుత అధ్వయిజరుప్రభుత్వమువా మద్యపాన నిషేధచట్టమును అపునలచేయవలసి వచ్చినదనే గవర్నమెంటుకే హృదయపూర్వకముగ యీ చట్టమును అమలుజరుపు నుద్దేశ్యమేవున్న ప్రజలతోబాటు యెల్లవేళలు సిద్ధముగవున్నదని నా జిల్లాప్రజల తరపున నేను పూచీయివ్వగలను. ప్రజాభిప్రాయానికి విరుద్ధముగ యీ చట్టాన్ని అపునల చేయకూడదని కుల మత విచక్షణలేకుండ అందరనుచేయు ఆందోళన అరణ్యరోదనగ చేయకుడనీ, ఔషధీడిక ప్రాంతీయులను మా జిల్లాలలో తినటకు తిండి కట్టుబాటు బట్టలేక ప్రజలు పరితపించుచున్న యీ సమయములో యీ చట్టాన్ని రద్దుపరచి కుటుంబాలను కూలతోయకుడనీ విన్నవించుచున్నాను.

మండూరి రత్నమ్మగారు

కూటికి గుడ్డకు కరువైన యీ ఆర్థికపరిస్థితులలో, దినజీవనము కడుపుటనే చాలా కష్టతరము. అనేకమంది తిండిలేక ప్రాణములను అర్పించుచున్నారు. పావలాడబ్బు సంతెచ్చుటకు కూలివాడు ఆ సొమ్ముపెట్టి తాగి భార్యను కొట్టి తిట్టి బాధపెట్టి బాధించుచున్నాడు. మద్యపాన నిషేధము రద్దుపరుచుట కూలిచేసుకొను స్త్రీలకు పురుషులకు అవర్ణదాయకము. కాన ప్రతిఆంధ్రుడు ఆంధ్రస్త్రీ ప్రభుత్వచర్యలను ఖండించుచు, ఆందోళన సాగించవలెను.

ప్రభుత్వమువారు ప్రజలకు మేలుచేయు చట్టములను తయారుచేయుటవల్ల దేశము ఉన్నతదశలోకి రాగలదు. ప్రజలు సుఖజీవనమును పొందగలుగుదురు.

శ్రీ వైడా సుబ్బరామశ్రేష్ఠిగారు

తెనాలి దేవతా క్రమముగా దేశము నంతటిని ఆక్రమించుచున్న యిట్టి సమయమున వీధ్రప్రజలను పీల్చిపిప్పిచేయు విశాచమగు మద్యమును రాష్ట్రమం దెల్లజిల్లాలకంటే మా పూపుటకు మారుగా మద్యనిషేధము అమలు నందుండిన జిల్లాలలో పునఃమద్యవిశాచమును ప్రవేశపెట్టు బత్యంత గర్హణీయము.

శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డి (ఎం. ఎల్. ఎ.)

కాంగ్రెసుప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన నాల్గుజిల్లాలలోనూ మద్యనిషేధాన్ని మదగానుప్రభుత్వంవారు రద్దు చేస్తున్నారు. ఇందు రెండుజిల్లాలు తెనుమురుకు గురి అయియున్నవి. ప్రభుత్వపుచర్యకు నైతికంగానూ ఆర్థికంగానూ ఎట్టికారణం కనిపించదు. కల్లుపాకలు మూసివేసినాక అనేక గ్రామాల్లో నేను తిరిగి చూచినవాడను. మద్యపానం పోయినాక నిమ్నజాతుల కార్మికుల కుటుంబాలు ఎన్నో కళకళలాడుతూ వుండినయి. కొంతమంది భూములు కొనుక్కున్నారు. మరికొందరు పశువులను కొనుక్కోగలిగారు. మర్యాదగా వారికంగా బ్రతుకుతున్నారు. సారాయి నండుతూన్నారని ప్రభుత్వంచేసిన ఆరోపణ ఏమీలేని నిరాధారు లేకొద్దిమందో చేసినది. ప్రభుత్వం గట్టిగా తలుచుకుంటే దాన్ని అపివేయ్యటం అట్టే కష్టంకాదు. ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుజరుపనిష్టం లేనప్పుడు నిమ్మకర్నగా చెప్పరచ్చునగాని ఇట్లాంటిపాకలు చెప్పడం నగుబాటు. ఇందువల్ల ప్రభుత్వానికి చెడ్డబబ్బు కూలిజనం చెమటూడ్చి కష్టపడి సంపాదించిన కూలిడబ్బులు. ఈ డబ్బు గనుకవుంటే వారి కుటుంబాలు హాయిగా కాలక్షేపంచేస్తాయి. అందుచేత ఇది వారికి చాలా ప్రియమైన ధనం. బాధ్యతలేని ప్రస్తుతప్రభుత్వం బాధ్యతగల ప్రభుత్వం దచ్చిన మద్యనిషేధాన్ని నిష్కారణంగా రద్దుచేసి వీరల వాల్గుడబ్బులను లాగివెయ్యటం ఘోరం.

శ్రీ ఎం. వి. పాపన్నగుప్త

కాంగ్రెస్ ప్రభుత్వమువారి దయాధర్మభిక్షు యనునట్లు మద్యపాన నిషేధచట్టము ప్రవేశపెట్టి మహోపకారమొనర్పిరి. ఆ చట్టము మా జిల్లా (చిత్తూరు)లో రొట్లు జయప్రదముగ అమలులో నుండినదో కమిటీమెంబరైన నాకు బాగా తెలుసును. అట్టి మహోపకార సంయుక్తమైన చట్టమును ప్రస్తుత అధ్వైజక్రీప్రభుత్వం ఒక్కకలం పోటుతో రద్దుపరచి దేశమున కు తీరని కళంక మాపాదించుకొనుటయే గాక, తినుటకు తిండి, కట్టుకొనుటకు బట్ట కలగజేసిన లీదలపాలిటి కల్పవృక్షమును నరుమ్రాలన మొనర్చుచుండిరి. దీని వలనయై అనేక వేల మంది పార్టీభేదములు లేక, కులవిభేదములేక, సంఘభేదములు లేక ఖండించుచున్నారు. పెడచెవిని పెట్టుచున్న ప్రభుత్వము నెవరును అభినందించజాలరు.

శ్రీ రాజా వెదసుబ్బారాయడు శ్రేష్ఠి

మద్యపానని షేధము నాలుగుజిల్లాలలో జయప్రదముగా కొనసాగింపబడుచుండి ఇంతకు అనేక తగాదాల భూయిష్ఠమయి పనులన్నియు నిర్యాలింపబడి సుభిక్షదశలో నుండినవి. ఇకమీదట అనేక తగాదాలకు, విపరీతమయిన పరిస్థితులకు తావిచ్చునట్లుగా ప్రభుత్వమువారు తిరిగి కల్లుఅంగళ్లు ప్రవేశపెట్టుటలో చేయుచున్న ఘోరఅన్యాయము యెవ్వరు హర్షింపజాలరు. కాని అట్లని పూరసన్నలో మానము ఆర్థాంగీకార మన్నట్లు తలంచబడును. గాన ప్రతి ఆంధ్రుడును ఖండించవలెనని కోరుచున్నాను.

ప్రకాశగిరి వెంకటసుబ్బారావు

మద్యనిషేధం రద్దుచెయ్యటానికి ప్రభుత్వం ఏమిసాకులు చెప్పకూన్నా, కాంగ్రెసుప్రభుత్వపు చర్యను కూలద్రోయుటయే వారి అంతిమార్థంగా గోచరిస్తుంది. కల్లుంగళ్ళను తెరుస్తామంటే ఇంగితజ్ఞానం గలవా డెవ్వడును అంగీకరించడు. మద్యనిషేధం సర్రిగా అమలు జరుగలేదంటే అది అధికారులదే తప్ప ఇంకా వారు శ్రద్ధరహించి పని చెయ్యి దలచుకుంటే ఇట్లాంటి అకృత్యాని కొడబడియుండరు.

శ్రీ ఎస్. రాజగోపాలచెట్టి

ప్రజాప్రభుత్వము పారద్రోలిన మద్యపిశాచమును అధ్వయిజరుప్రభుత్వము పునఃఆవాహన చేయుటం దేశవాళిశానికే, జపానువారిని రాకుండా ఎంత అప్రమత్తతో ప్రజలను రక్షించటానికి శ్రద్ధ వహిస్తున్నామని ప్రభుత్వ మంటున్నదో అదేశ్రద్ధతో ప్రజాప్రభుత్వము పారద్రోలినపిశాచాన్ని మరల పిలవరాదు. హిందూముస్లిం ధర్మశాస్త్రాలు మద్యపానం మహాపాపమనిఘోషిస్తున్నయి. ప్రభుత్వానికి డబ్బే కావాలంటే లక్షమార్గాలున్నాయి. ఇంకను మించిపోయింది లేదు. ప్రజాక్షేమానికి చేటు గూర్చు రద్దుబిల్లు నెప్పటికైనా ఉపసంహరించుకో వచ్చు.

జనాబ్ అబ్దుల్ సలాం

ప్రభుత్వం ఇట్లాంటి తప్పులుచెయ్యటాని కిది ప్రథమపర్యాయం కాదు. ప్రజాప్రభుత్వం అమలుపరచిన మద్యనిషేధాన్ని అంతమొందించి నిరంకుశప్రభుత్వం మహాపరాధం చేసింది మద్యపానంనిషేధ్యమని ఇస్లాంప్రబోధిస్తోంది. అల్లాంటప్పుడు మద్యనిషేధాన్ని రద్దుచేస్తూ ప్రభుత్వంచేసిన దుందుడుకు చర్యను ముస్లిములంతా తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చెయ్యటానికి ఆంధ్రపత్రికా సంపాదకులు చూపుతున్న శ్రద్ధ, చేస్తూన్న సేవ ప్రశంసనీయం.

శ్రీ ఎం. సేతూరావు

మద్యనిషేధాన్ని ప్రభుత్వం రద్దు చెయ్యటం నమ్మశక్యంకాదు. కల్లుపాకలు ఎత్తివేశాక కూలివాలిజనం, వాళ్ల పెల్లాంబిడ్డలస్థితి చూడాలంటే ఆ ప్రాంతాల్లో సంచారం చెయ్యాలెనేగాని చెపితే చాలదు. మా జిల్లా పొలిమేరలలోని మద్యనిషేధప్రాంతాలను నేను తిరిగి చూశాను. ఎన్నోకుటుంబాలు పొధంగా బ్రతకటం నేర్చుకుని బాగుపడినయి. కల్లుపాకలు మళ్లీ ప్రత్యక్షమౌతున్నాయని వాళ్లకు తెలిసేసరికి చాలా ఖేదపడ్డారు. హమీద్ ఖాన్, ముత్తయ్యశెట్టిగార్ల వైఖరి చూస్తే తోడేలు-మేక కథ జ్ఞాపకానికి వస్తోంది. మా జిల్లాలో ఇల్లూరు, రింమెల గ్రామవాసులు వాళ్ళు గానువాళ్లు కల్లుపాకలు వూళ్లో లేకుండా చేసి కోయిగా వెళ్లలుచ్చుతున్నారు. ప్రభుత్వం ఇంత చెప్పినా వినదలుచుకోకపోతే ఆ రెండు గ్రామాల ఆదర్శాన్నయినా కండ్లు తెరచి చూచి వారికి రావలసిందని కోరుతున్నాను.

సరియైన యెన్నిక

లావణ్యవతి యగు సినిమాతార కే. ఎల్. వసంత, మదరాసులో తన సుందరభవనము నుండి మా కీజాబు వ్రాయుచున్నది:

ఆమెవలెనే మీరుగూడ మా సర్టిఫైడ్ పెయింటింగు కంట్రాక్టర్ల ప్రయోజనము పొందగోరుచున్నాము.



JENSON & NICHOLSON (INDIA) LTD.

మీ జిల్లాలోని సర్టిఫైడ్ జే. అండ్ ఎన్. పెయింటింగు కంట్రాక్టర్లు

ఎం. అరుణాచలం, ఇంజనీరు & కంట్రాక్టరు, 172, లాయడ్సురోడ్డు, రాయపేట, మద్రాసు.
ఎన్. టి. పటేల్, బి. యి., ఎ. ఎం. ఐ. ఇ. ఇంజనీర్ & కంట్రాక్టరు, 124, పూనమల్లిహైరోడు, కీల్పాకు, మద్రాసు.
కే. కమలకన్నన్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, 14, తిరుమలైపిళ్లై వీధి, శ్రీనివాసపురం, మద్రాసు.
ఆర్. ఎ. రాజగోపాల్, బి. ఎ. బి. ఇ. ఎ. ఎం. ఐ ఇ. (ఇండియా) ఇంజనీరు, శ్రీనరసింహారాజరోడ్డు, టౌనుహౌరుసిటీ.
కే. ఎన్. కుప్పన్న, బి. ఎ., కంట్రాక్టరు, శివస్వామిపురం ఎక్‌టెన్షన్, సేలం.
డి. వనముప్పచెట్టి, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, అనంతపురం.
రహీంతుల్లాసాహెబ్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కడప.
ఎ. ముద్దుకృష్ణనాయుడు, కంట్రాక్టరు, పి. డబ్లియు. డి. 100, హేల్. డ్‌రోడ్, నాగపట్నం.
జి. హైదర్‌సాహెబ్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కర్నూలు.
జి. హనుమంతరావు, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, బళ్లారి.
శ్రీనుత్తుస్వామిఅయ్యర్, కంట్రాక్టరు, సుర్కి & సిమెంటు ఏజెంటు, సన్నధి వీధి, తంబుచెట్టిపట్టి.
జి. జోగయ్య, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కాకినాడ.
ది మాడరన్ ఇంజనీరింగు అండ్ మర్చంటైల్ కంపెనీ, సివిల్ అండ్ శానిటరీ ఇంజనీర్సు, తిరుచినాపల్లి.
ఎన్. శేషాద్రి కంట్రాక్టరు, 20, జమర్‌బాల్‌రోడ్, బెంకటాలం, మధుర.

మద్యనిషేధం రద్దుకు అసమ్మతి

ప్రభుత్వమునకు మహాజర్లు

చిత్తూరు, డిసెంబరు 14:—

మద్యనిషేధశాసనమును రద్దుచేసి త్రాగుడును మరల నుద్ధారణచేసిన ప్రభుత్వమువారి చర్యలను నిరసించుచు నుమారు రెండువేల మంది జిల్లావాసుల సంతకములతో మహాజర్లు తయారుచేయబడి నిన్నటిదినము ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి పంపబడినవి.

ఈ దినమున్ను 5 వందలు సంతకములతో నొక మహాజరు పంపబడినది.

నిరసనసభ జరుప కలెక్టరు అనుమతి

చిత్తూరు, డిసెంబరు 14:—

మద్యనిషేధ రద్దునుగూర్చి తమ అభిప్రాయములను తెలుపుటకై బహిరంగసభ జరుపుటకు శ్రీ టి. కె. టి. వీరరాఘవాచార్యులుగారు పొలకల శ్రీ రామచంద్రారెడ్డిగారు మున్నగు కొందరు చిత్తూరు ప్రముఖులు జిల్లా కలెక్టరుగారి యుత్తరువు కోరినందున రాజకీయ విషయములు చర్చింపక సభ జరుపుటలో తన కాక్షేపణలేదని జిల్లా కలెక్టరుగారి దినము ఉత్తరువు పంపిరి.

మదనపల్లిలో మద్యనిషేధ ప్రచారసంఘ నియామకం

మదనపల్లి, డిశంబరు 14:—

మదనపల్లిలో వివిధ సంఘముల యాజమాన్యమున పంచాయితీబోర్డు పార్కులో శ్రీ ఆర్. రామమూర్తిగారి అధ్యక్షతను ఆదివారంనాడు సమావేశమైన పౌరసభలో ప్రభుత్వము మద్యనిషేధాన్ని తొలగించినందుకు విమర్శిస్తూ, ప్రభుత్వచర్యను గర్హిస్తూ ఒక తీర్మానం ఏకగ్రీవముగ ఆమోదించిరి. మదనపల్లిలో చాల సంవత్సరములుగ క్రైస్తవమత ప్రచారంచేయుచూ, పల్లెలలో సంచారంచేసి గ్రామవాసుల జీవితాన్ని తెలిసికొన్న రెవ రెండు, మైస్కిన్సు గారు తెనుగున ఉపన్యసించుచూ మద్యనిషేధమును తొలగించి ప్రభుత్వము పల్లెటూరివారసులను నాశనము చేశారన్నారు. పిమ్మట ఆంధ్రరాష్ట్రికి సాన్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. నరసింహారెడ్డి, పి. పిచయ్య, నూతి రాధాకృష్ణయ్యగార్లుకూడ ప్రభుత్వ చర్యను ఖండిస్తూ ఉపన్యసించిరి.

మదనపల్లిలోను పరిసర గ్రామాలలోను మద్యపాననిషేధ ప్రచారము పట్టుదలతో కొనసాగించడానికి నిషేధప్రచారసంఘాన్ని నియమించిరి.

సూయజ్‌ను

సాధారణంగా వద్దనలేరు

148

★ జీవిత బీమా ★

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

బాంబే మ్యూచుయల్ బిల్డింగ్స్

ఫోర్టుహౌస్, బొంబాయి

N 139

ఇండియాలో పురాతన బీమా సంస్థ

చీఫ్ ఏజంట్లు: ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

కౌన్సిల్‌లో ఈడెను మంత్రి ప్రసంగం

1-వ పేజీ తరువాయి

చివాన్ విమర్శ అతికఠినమనీ, చిరకాలమైన పోవుపలితములు ప్రభుత్వపై ఖిన్నత్రయాలను నిరూపించదగినవని తాను ఆశిస్తున్నట్లు ఈడెన్ చెప్పారు.

గ్రీసు గొడవ

గ్రీసులోని దేశభక్తులు బిరిగ కృతులకు, గోరిల్లాదళములకు మద్దతు లభించడం అపచారం కాదనీ, గ్రీసులోనైతే అలరి అందుకు సుముఖంగా వున్నదనీ, మా పార్టీలో చర్చల ఫలితంగా ఏర్పడిన మధ్యధరాలోగ సలహాసంఘపు కృషివలన పని మరింత సుఖం కాగలదనీ బ్రిటిషు విదేశాంగమంత్రి అభిప్రాయపడినారు.

బడోగ్లియోకు స్వస్తి?

ఇటలీలో బడోగ్లియో, ఇమాన్యుయల్ రాజు శాశ్వతంగా అధికారంలో వుండగలరని ఎవరూ అనుకోవటంలేదు; ఈడెన్ మంత్రి చెప్పడిచేశాడు. నిక్కమైన ప్రజాప్రతినిధులు లభ్యం కాగలుగుంటివరకు విరితోనే కార్యకలాపం సాగుతుందనీ, ఈ సంబంధమైన నిన్న వారి ప్రకటనలన్నిటినీ సమీక్షించడం కోసమే యూరపు సలహాసంఘం ఏర్పడివున్నదనీ ఈడెన్ మంత్రి వివరించాడు. ముందట ఇప్పటికి సంఘపక్షులు సంగతి సందర్భములను తమ మనసుకు బాగా పట్టించుకుంటే, ఆతర్వాత ఇతరరాజ్యములు సైతం సంఘంలో సభ్యులుగా చేరవచ్చునని ఈడెన్ మంత్రి వివరించాడు.

ప్రపంచశాంతి

పెహరాన్ మాస్కో సభలతో పనితీరు పూర్తిఅయిందనీ అనుకోరాదనీ, ప్రపంచ శాంతిస్థాపనకు బ్రిటను తన ప్రత్యేకసంప్రదాయాను సారంగా ప్రజాతంత్ర రీతిగా కృషిచేయవలసి వున్నదనీ చెప్పి ఈడెన్ మంత్రి ప్రసంగం ముగించాడు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసెంబరు 16.—		1-0 గం
పవరను 1-కి	(బోకు ధర)	50-4-0
పవరను 1-కి	(బిల్లర ధర)	50-8-0
పెట్లా బంగారు	(తులం)	73 0-0
గోల్డు మోహరు 1 కి		72-0-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	116 0-0
వెండి తులం 1-కి		1-2-0

ధాన్యపు ధరలు

మద్రాసు, డిసెంబరు 16:—

పంజాబు సెనగలు	215	82-0-9
,, శెనగపప్పు	215	87-0-9
కందులు	(205 పా)	82-0-9
ఉద్దులు	(225 పా)	82-0-9

బెజవాడ మున్సిపాల్టీ సభ్యులు సభనుండి వెడలిపోవుట

బెజవాడ, డిశంబరు 15:—

బెజవాడ మునిసిపల్ కౌన్సిలు సమావేశం వైస్ చైర్మెన్ రావుబహదూర్ డా॥ డి. గోవింద రాజులునాయుడు గారి అధ్యక్షతన జరిగెను. బడ్జెట్టు ఆంగీకరించబడెను. వీధులకు స్థలములు ఇచ్చేవిషయమై చర్చ జరిగి అస్థలములను పరిశీలించుటకుగాను ఒకకమిటీని నిర్ణయించి.

ఛేర్మన్ గారు అజెండాయందు మధ్యాహ్నపు బడ్జెటువిషయం ముందుగా పెట్టుటయున్న 5½ గంటలకు మీటింగు వెయ్యమంటే 5 గంటలకే మీటింగు వేసినందులకు ఛేర్మనను చర్యను గూర్చి ప్రొటెస్టుగా మీటింగు వాయిదావేయవలెనని మహబూబు అలిబేగ్ సాహెబు గారు తెచ్చిన తీర్మానము వోటి పోయెను. తర్వాత పోతినిధులు గారు ఎజండాలో కొన్ని తీర్మానములకు ఆక్షేపసూచన అనియు, కొన్నింటికి కమీషనరు రిమార్కు అనియు మరికొన్నింటికి ఇంకొక రిమార్కు అని వ్రాయబడిన రిమార్కులకు గాను ప్రొటెస్టుగా మీటింగు వాయిదావేయవలెనని తెచ్చిన తీర్మానముకూడా వోటి పోయెను. అందుపై తొమ్మిదిమంది సభ్యులు అసమ్మతి తెలుపుచూ సభనుండి వెడలిపోయిరి. తరువాత ఎజండాకార్యక్రమము ముగించబడెను.

సావర్కరు అస్వస్థత

బొంబాయి, డిశంబరు 16:—

అమృతసరులో జరుగనున్న అ. భా. హిందూ మహాసభకు అధ్యక్షుడుగ ఎన్నుకోబడిన శ్రీ వి. డి. సావర్కరుగారు ప్రస్తుత ఆరోగ్యస్థితిలో డాక్టరులసలహా మనుసరించి అమృతసరం వెళ్లరనియు, అధ్యక్షోపన్యాసము మాత్రం తయారుచేయుట లేదనియు తెలియచున్నది. వీరి స్థానమున మరొక అధ్యక్షుని ఎన్నుకొనుటకై త్వరలో కార్యవర్గ సమావేశం జరుగును.

కస్తూరిబాయి నిర్బంధము

1-వ పేజీ తరువాయి

అవిడను మీరు జైలులోనే అట్టిపెట్టడం? అవిడ హితమును అభిలషించినవారై ప్రభుత్వంవారు ఆమెను నేటికి నిర్బంధించివున్నారన్నమాట!" అని స్ట్రాబోల్డి ప్రభువు ఎదురు ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా మరస్టర్ ప్రభువు ఇలా అన్నాడు. "గాంధీజీ సతీమణి ఆరోగ్యానికి సంబంధించిన ప్రశ్నకు జవాబు చెప్పినానని నా అభిప్రాయం. అవిడను ఆరోగ్యకారణంచేత విడుదల చేసే విషయం ఆలోచించి, నిర్బంధావాసంలోనే నిపుణుడైన వైద్యశిఖామణి వున్నాడు గనుక అక్కడే అవిడను వుంచడం ఉచితమని ప్రభుత్వం అభిప్రాయపడుచుండనీ నేను తెలియజేశాను."

శ్రీనివాసశాస్త్రిగారి విజ్ఞప్తి

1-వ పేజీ తరువాయి

సామ్యమైనమార్పు కలిగిందని కొందరు చెప్పుచున్నారు. గాని ఎంతోకాలమునుండి కష్టపడుగానిపోయిన జాతీయభావనకు కర్ణ అభిమానం వారు మరలకొనజాలరు. శాంతిమహాసభలో మార్పులు చాంగ్ కైషేక్ పోపాటు మన దేశపు ప్రతినిధులు పట్టుదలతో సమానసత్వములకు పోరాడవలసిన మనస్థితి అధ్యాన్నముగ్రహించునని నిరూపించుటకై నేనిలతగ వ్రాయవలసి వచ్చినది.

శాంతిసభకు రాజప్రతినిధిచే పంపబడు భారతదేశ ప్రతినిధులు ఈ మహాకార్యమును సాధించుటకు అవసరమగు ధైర్యము సాహసము సంకల్పదీక్షు వహించి రాదగని తెలుపు అవిచేకము. ప్రజాప్రభుత్వప్రతినిధులే ఇట్టికార్యమునకు పూనుకొనవలదు. రాజకీయ పైదీలనువిడువలచేయుట, ఎన్నికలు జరుపుట, రాష్ట్రములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వములు నేర్పరచుట, జాతీయ జీవితములో ఏర్పడు మార్పుబలగావించుట అవసర కక్షిత్వములు. ఇట్లొనర్చుటకల బ్రిటిషు ప్రభుత్వమునకు ఏ విధమగు నష్టముకలుగదు. ఇట్టి ఉదార ప్రవర్తనవల్ల ప్రపంచ రాజ్యముల సదభిప్రాయమును చూరగొనదరు. కాని దురదృష్టవశాత్తు బ్రిటనులోని మన పాలకులకు ఇతటి గొప్పబుద్ధి కలుగుటలేదు. కొలదైపరీత్యంవల్ల అల్పబుద్ధి ఉన్నతాధికారస్థానములందున్నారు. ఉన్నతాదర్శములు అడుగంటినవి. అధికారవాంఛ ఔదార్యమును నశింపజేసినది. ప్రభుత్వవర్గములలో ఎట్టి పలుకుబడిలేని కొంతమంది బ్రిటిషువారు మన ఆశయములపట్ల సానుభూతి చూపుచున్నారుగాని అది కేవలము నిరుపయోగము.

మన జాతీయులందరు కారాగృహములలో నున్నారు. మనమేమి చేయగలమని చెప్పిన లాభములేదు. భారతదేశపు భవిష్యత్తు నిర్ణయింపబడు ఈ సమయంలో మనము చేతులుకట్టుకొని ఊరకుండజాలము. వ్యయము ప్రయాసము మంచి చెడ్డలు పాటించకూడదు. ప్రతిష్టకై పాకులాడకూడదు. స్వరచనవని ఘాతమని ముందు వెనకాడకూడదు. యుద్ధంలో విజయసంపాదనకు తోడ్పడు తమ సంసిద్ధతను కాంగ్రెసువారు తెలుపవలెను. ఇంతవరకు జరిగిన కార్యములకు కాంగ్రెసువారికి బాధ్యతను అంటగట్టు విధంగ పై ప్రకటనలోని మాటలను పొందుపరచడం అంత కష్టమైనకార్యం కాదు. ప్రభుత్వంవారు తమవిషయంలో అన్యాయము మొనర్చినప్పుడు ఆగ్రహముతో కాంగ్రెసువారు ఊరకుండుట ఉచితము కాదనియు భారతదేశ భవిష్యత్తు యోగక్షేమములకై ఈ సమయంలో యుక్తమగు విధమున ప్రవర్తించవలయునియు సలహా ఇచ్చుచున్నాను. యుద్ధము ముగిసినతరువాతను యుద్ధానంతరం స్థితిమతులాంది ఏర్పడుతరువాతను ఈ ప్రతిష్టంభన ఇట్లే యుండవలెనని ప్రభుత్వంవారి వాంఛితము కాని మనము పూనుకొని ఈ విషమస్థితిని భేదించవలసియున్నది. ఇది మనపని.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్, బొంబాయి.

23 వ త్రైవార్షిక వాల్యుయేషను

ది 31-12-42 తో గడచిన 3 సం॥లకు ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ జీవిత భీమా మొత్తము రు 25,16,33,537 లకు 1,09,544 పట్టాలు జారీచేసినది. ఈ మూడు సంవత్సరములలో రు 14,80,39,363 ల ప్రీమియము ఆదాయము కలిగినది. కంపెనీ ఆయవ్యయ దామాయిషా 1937-39 సం॥లకు 22.5 ఉండినది. 1940-42 సం॥లలో 20.5 ఉండినది. బర్మా, మలయాల వ్యాపారమునుంచి తెలియకుండిన క్లెయిములకు గాను వాల్యుయేషనులో ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడినది. కంపెనీ మొదట వేసికొనిన అంచనా మించుమేరకు కలిగిన క్లెయిములు 100 కి 46.8 మాత్రముండినవి. బర్మా, మలయాలనుంచి తెలియకుండిన క్లెయిములను అంచనాగా కలుపుకొనినను, మొదట వేసికొనిన అంచనాలో 100 కి 47.1 మాత్ర ముండును. 1940-42 సం॥లలో కంపెనీ జీవితభేమాదారుల చొరవ 4 10% వడ్డీ వచ్చినది.

1940-42 సం॥ల అంతమున లైఫ్ అస్యూరెన్సుఫండు, కనటిన్‌జన్సీ రిజర్వుఫండు కలసి రు 31,58,88,411 లుండినది. 1940-42 సం॥లకు రు 1,00,58,728 ల నికర లాభము కలిగినది. ఇందునుంచి 1943, 44, 45 సం॥లకు పేరుహోల్డరులకు షేరుకు సాలుకు రు 125 చొప్పున డివిడెండును, 1940, 41, 42 సం॥లకు లాభసహితమైన స్టీమాపట్టాలకు బోనస్సు, పట్టా సం॥ 1-కి యావజ్జీవిత పట్టాలకు రు 12½ ల చొప్పునను, ఎండోమెంటు పట్టాలకు రు 10 ల చొప్పునను బోనసు యిచ్చుటకును నిశ్చయించబడినది. 1943, 44, 45 సం॥లలో మరణములచే క్లెయిములను లాభసహిత యావజ్జీవిత పట్టాలకును, ఎండోమెంటు పట్టాలకును పైన తెల్పిన రేట్లప్రకారము ఇంకొంత బోనసు యిచ్చుటకుగూడ నిశ్చయించబడినది.

చాంగ్‌కైషేక్ - పత్రికా విలేఖరులు

కెయిరోసభ గొడవ

న్యూయార్కు, డిశంబరు 15:—

శత్రువుకు చాంగ్ - కైషేక్ కెయిరో ఆగమనం తెలియవున్నప్పటికీ అమెరికను విలేఖరులను అధికారులు పైవానాయకుని పనిగా పరిగణించనీయలేదని 'న్యూయార్కు టైమ్సు' లో వ్యాఖ్యాత జార్జిసెకోలస్కీ వ్రాశాడు.

అందుచేత చాంగ్-కైషేక్‌కు సంబంధించిన వార్తలు శత్రువుకు తెలిసిపోవటం జరుగుతుందని తెలియజేయటమయిందిగాని మిత్రులకుమాత్రం చెప్పకుండా రహస్యంగా వుంచడమయినది.

వర్షియాలో మంత్రిమండలి రాజీనామా

పెహరాన్, డిశంబరు 15:—

వర్షియా మంత్రిమండలిని మరింత బలవంతంగా పునర్నిర్మాణంచేసే నిమిత్తం ప్రస్తుత అధికారంలోవున్న మంత్రులందరు రాజీనామాలిచ్చారు.

పికెటింగు చట్టవిరుద్ధం

మద్రాసు, డిసెంబరు 15:—

మద్యనిషేధం నిలిపివేసినందుకు నిరసనం తెలుపుటకుగాను పికెటింగు చేయుటలేదని ఒకపత్రిక సంపాదకీయమునందు వ్రాసెను. అందుచే పికెటింగు న్యాయసమ్మతమని ప్రజలవలోనచ్చును. అది సరికాదని ప్రభుత్వంవారు నేడు ప్రకటించుచు, 1932 క్రిమినలు లా సవరణచట్టం 7 (1) సెక్షను ఎ. బి. ప్రకారం పికెటింగు నిరసేమనియు, ఇండియను సివిలు కోడు, సిటీ పోలీసుఆక్టు ప్రకారం గూడ ప్రత్యేకవ్యక్తులు పికెటింగు చేయనేమనియు తెల్పియున్నారు.

పెనుమూరు, డిశంబరు 14:—

నిషేధించిన కరపత్రములు శ్రీమతి ఈదుపుగంటి రత్నమాంబగారింట్లో దొరకినవని బెజవాడ సబ్‌కలెక్టరుగారివద్ద రత్నమాంబగారిమీద పోలీసులు పెట్టిన కేసులో మొన్న రత్నమాంబగారిని సబ్‌కలెక్టరుగారు డిస్‌చార్జిచేశారు.

దేశరక్షణనిబంధన 36 (బి) న్యాయవిరుద్ధం

బొంబాయి మేజిస్ట్రేటు తీర్పు

బొంబాయి, డిశంబరు 15:—

దేశరక్షణ నిబంధన 36 (బి) క్రమవిరుద్ధమనీ న్యాయవిరుద్ధమనీ ఎంచుచూ బొంబాయి రాజధానిమూడో మేజిస్ట్రేటు శ్రీ జి. ఏ. సాల్సిస్ గారు అజ్ఞాని బాలకృష్ణచార్యే అను ఎలెక్ట్రిసియనుపై నేరారోపణను త్రోసివేసిరి. ముద్దాయివద్ద అతనినడిలో జనవరి 27 వ తేదీన నిషిద్ధ కరపత్రము లుండెనని పోలీసులు అరెస్టుచేసి కేసుపెట్టిరి. శత్రువుకు ఉపకరించే సమాచారం ఉంచుకొనుటను లేదా తెలిసికొనుటను నిషేధిస్తూ నిబంధనలుచేయుటకు అధికారం గలదు. గాని ఆక్షేపణీయ కరపత్రము ఊరక ఉంచుకొనియున్నమాత్రాన నేరం కాజాలదనియు, నిబంధన 36 (బి) న్యాయవిరుద్ధమనియు నిర్ణయిస్తూ ముద్దాయి నిర్దోషియని మేజిస్ట్రేటు వదిలివేసెను.

వైసురాయి ఆర్డినెన్సు అధికారము

అలహాబాదు హైకోర్టు నిర్ణయము

అలహాబాదు, డిశంబరు 15:—

1943 సం॥ 14 వ ఆర్డినెన్సు నందలి రెండవ సెక్షను జారీచేయుటకు గవర్నరు జనరలుకు అధికారముకలదని సీనియరు ప్రధాన న్యాయమూర్తి న్యా॥ ఆల్‌సాప్, న్యా॥ బాజ్‌పాయ్ గారలతోకూడిన అలహాబాదు హైకోర్టు ఫుల్ బెంచివారు ఏకగ్రీవముగా నిర్ణయించిరి. 26వ డి. ర. నిబంధన క్రింద డిటెయిను చేయబడిన అగ్రా న్యాయవాది ప్రముఖవక్త పండిత బైజనాథ్‌గారి కేసులో న్యాయమూర్తు లీవిధముగ తీర్పునిచ్చిరి.

ఎం. అండ్ ఎస్. ఎం. అండ్ ఎస్. ఐ. రైల్వేలు

రాబోవు క్రిస్టమస్, క్రొత్త సంవత్సరముల సందర్భమున, యుద్ధపరిస్థితులనే, చార్జీల తగ్గింపు గాని, ప్రత్యేక బండ్లను నేర్పాటు చేయుటకు గాని సీలుపడదని తెలియజేయుటకు పై రైల్వేకంపెనీవారు చింతించుచున్నారు.

శీతకాలము వచ్చినది.

సువర్ణమాలిని వసంత

తీసికొనుటకు యిదే తరుణము.

పురాణలోజ్వరము, బలహీనత, ఆకలి మందిగించుట, పాలిపోవుట మొదలైన వాటికి శ్రేష్ఠమైనది.

గ్రెయిన్ బిళ్లలుగా దొరకును.
28 బిళ్లలు రు 2/-లు
56 ,, రు 3/-లు

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ, లిమిటెడ్.
సుల్తాన్‌బజారు, హైదరాబాదు (దక్కన్).

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

తియుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లను, తెనుగుపదనామములను వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పబొమధయోగములు, సవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల వాల్యూ పీ పంపి ధరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసెడి.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమును బలమును పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు పిక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనతు, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రకోశమునకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలిలేక యుండుట, కడుపునొప్పి, మలబంధనము, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన తగ్గు, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, గుమ్మట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ముట్టు సంబంధమైన ఇతర కాయిలా, ప్రసవకాలములలో తొందరగను, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు పేహజాడ్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడికి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల పిడివి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0
పోస్టుఖర్చు రు 0-10-0 (మూడు బిల్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజి లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు,
బెంగుళూరు సిటి.

గుఱ్ఱంమార్కు
అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అహ్మదాంజన్ డిపో, బెంగుళూరు సిటి.

---

17 వ తేదీ డిసెంబరు

మంగళ

శేషథం

దిగువ కేంద్రములలో

- బెజవాడ — మారుతి సినిమా
- రాజమండ్రి — కృష్ణాపిక్చర్ పాలెస్
- కాకినాడ — సినిమా మెజిస్టిక్
- మచిలీపట్నం — మినర్వా టాకీస్
- నెల్లూరు — వినాయక సినిమా
- గుంటూరు — జూపిటర్ టాకీస్

Edited, Printed & Published by S. Sambhu Prasad at thAndhra Pathrika Press, 7, Thambu Chetty Street, Madras